# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 22, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




## మొదలైన పూల జాతర

దారులన్నీ పూల దారులే

ఇంద్రధనస్సులా వీధులన్నీ వర్ణరంజితం

తొమ్మిది రోజులు తొమ్మిది తీర్లుగా

ధూంధాం కొనసాగనున్న వేడుకలు

ఘనంగా ఎంగిలిపూవు బతుకమ్మ వేడుకలు

2లో...





## కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని విమర్శించడం..

# సబబు కాదు

రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త

ఒకవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుండగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పట్ల బి ఆర్ ఎస్ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించడం సబబు కాదని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పాత్రికేయుల

2 లో..



## పోలీసుల..

# అత్యుత్సాహం

దళితున్ని అకారణంగా చితకబాదిన పోలీసులు..

అవమానాన్ని భరించలేక సెల్ టవర్ ఎక్కిన బాధితుడు

బతిమాలి.. బామాడి.. బుజ్జగించి కిందికి దించింది పోలీసులే.. ఇది మనతీరు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

చట్టంలో ఉన్న నిబంధనలు ప్రతిపౌరుడు.. అచారించి తీరవల్సిందే.. దీనికి ఎవరు అతీతులు కారు. ఇక్కడ ఏం జరిగింది...? కొండనాలుకకు మందువేస్తే.. ఉన్న నాలుక ఊడిపడినట్లు హుజురాబాద్ పోలీసుల అత్యుత్సాహంతో ఏ తప్పు చేయని దళిత యువకున్ని చితకబాదడంతో అవమానం భరించలేక సెల్ టవర్ ఎక్కి దూకిచస్తానంటూ ఆదివారం గంటపాటు హైరాన చేయడంతో ఆయనను



2 లో..



2 లో..

## నీటి సంపులో పడి ఇద్దరు

# బాలురు మృతి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ మండలం బొమ్మకల్ శివారులో సిమెంట్ పైపుల ఫ్యాక్టరీలో ఇద్దరు బాలురు నీటి సంపులో పడి మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. బొమ్మకల్ శివారులో సత్యం సిమెంట్ పైప్స్ పేరిట ఫ్యాక్టరీ ఉంది ఇందులో బీహార్ కు చెందిన బిట్టు కుమార్ కుటుంబంతో సహా ఉంటూ పని చేసుకుంటున్నాడు. ఆదివారం ఉదయం బిట్టు కుమారులు సత్యం కుమార్ (4) ఆర్యన్ కుమార్ (2) లో ఆడుకుంటూ వెళ్లి సమీపంలో ఉన్న వాటర్ సంపులో పడిపోయారు. చాలాసేపటి వరకు పిల్లలు కనిపించకపోవడంతో ఆందోళనకు గురైన తల్లి సుధాదేవి వెతుకుతుండగా నీటి సంపులో తేలి ఉండడంతో వెంటనే పైకి తీసి

## కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని విమర్శించడం సబబు కాదు

(మొదటి పేజీ తరువాయి..)

సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్, అధికారం వచ్చాక తానే ముఖ్యమంత్రి పీఠంలో కూర్చున్నారని విమర్శించారు. ధర్మపురి పుష్కరాలకు రూ.500 కోట్లు నిధులు కేటాయిస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కెసిఆర్ అధికారంలోకి వచ్చాక హామీ నెరవేర్చకపోగా, హడావిడిటోతో నాసిరకంగా పనులు చేపట్టారని విమర్శించారు. ధర్మపురి గోదావరి నీటిని సిద్దిపేటకు తరలిస్తే ఆ సమయంలో మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ ఆపలేకపోయారని, తలాపున గోదావరి నది ఉన్నప్పటికీ మంచినీటి సమస్యతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాష్ట్రంలో కేవలం మూడు నియోజకవర్గాలలో మాత్రమే నిర్మించారని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం 21 నెలలు మాత్రమే అయిందని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు ఎంతో లబ్ది పొందారని, గత ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుతో బాధితులైన చెగ్యాం గ్రామ రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నిర్లక్ష్యం వహిస్తే, తాను ఎమ్మెల్యేగా గెలుపొందాక సదరు బాధిత రైతులకు రూ.17 కోట్లు పంపిణీ చేశామని అన్నారు. ధర్మపురిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల తో పాటు ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటు కోసం కృషి చేస్తున్నానని అన్నారు. తమ ప్రభుత్వాన్ని విమర్శించేముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, జక్కు రవీందర్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్, దేవస్థానం పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ పోలీసుల అత్యుత్సాహం

(మొదటి పేజీ తరువాయి..)

బతిమాలాడి.. బామాడి.. బుజ్జగించి.. కిందికి దించిన సంఘటన హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌కు సమీపంలో జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడకు చెందిన టేకుమట్ల శ్రీనివాస్ అనే యువకుడు అదే వీధిలో మరో దళితయువకుడు సోమవారం నుండి ప్రారంభమయ్యే దుర్గామాత దేవి నవరాత్రి ఉత్సవాలకు మంటపం ఏర్పాటు చేస్తుండగా, ఆ మంటపం వద్దనే డిజె సౌండ్ సిస్టాన్ని ఫిట్టింగ్ చేసుకుంటున్న శ్రీనివాస్ వద్దకు పోలీసులు వచ్చి డిజెకు సంబంధించిన ముఖ్యమైన వస్తువులు లాక్కుంటుంటే వద్దు సార్.. బాంచెన్ కాలు మొక్కుతా సార్ అని చేతులు అడ్డుపెట్టి కాళ్ళ, వేళ్ళ పడిన పట్టించుకోకుండా తనను పోలీసులు గొడ్డును బాదినట్లు బాదారని శ్రీనివాస్ విలేకరులకు తెలిపారు. పోలీసులు కొట్టిన దెబ్బలకు కంటిమీద గాయమైందని ఆయన విలేకరులకు చూపించాడు. శనివారం రాత్రి 11గంటల సమయంలో అప్పటికి మంటపం వద్ద కొబ్బరికాయ కొట్టలేదని, డిజె సౌండ్ సిస్టానికి కలెక్షన్ ఇవ్వలేదని, ఆన్ చేయలేదని, ఎంత బ్రతిమాలిన ఆ వాడ ప్రజల ముందు నన్ను అకారణంగా చితకబాదారని, నేను వద్దు అంటే విరమించేకునే వాన్నని, వీధిలో నా పరువు పోయిందని బాధపడి ఆదివారం ఉదయం పోలీస్ స్టేషన్ ముందు ఎమ్మార్వో కార్యాలయం వెనుక ఉన్న రిలయన్స్ సెల్ టవర్ ఎక్కి దూకి చచ్చిపోవాలనిపించిందని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేసారు. దళిత బంధు పథకం కింద అప్పటి ప్రభుత్వ సహకారంతో నేను డిజె సౌండ్ సిస్టం కొనుక్కోని, దానిని ఉపాధి చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నానని శ్రీనివాస్ వెల్లడించారు. పట్టణంలో.. మండలంలో పెద్ద పెద్ద సంపన్నులు, పెద్ద పెద్ద కులంవారు ఆర్భాటంగా డిజె సౌండ్‌లతో పెట్టుకుంటున్నారని, దళితులమందరం కలిసి, దుర్గామాతను పెట్టుకుంటే మాకు నిబంధనలు చెప్పి వదిలిపెడితే పాటించేవారమని, అకారణంగా చితకబాది డిజె సౌండ్ పరికరాలు పోలీసులు తీసుకెళ్లారని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేసారు. మామిండ్లవాడలో అమ్మవారిని పెట్టుకుంటున్నది దళితులే.. నేను సైతం భక్తితో అమ్మవారికి ఉచితంగా మైక్ పెడుదామనుకున్న అంతే కానీ, పోలీసుల నిబంధనలు అతిక్రమించే ఆలోచన నాకు లేదని, మైక్‌ను గుంజుకుపోవద్దని చేతులు అడ్డం పెట్టినందుకు నన్ను కొట్టారని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేసారు. అంతకుముందు సెల్ టవర్ ఎక్కింది ఎవరు..? ఏం జరుగుతుంది అన్న ఆందోళనతో అక్కడికి పోలీసులు, విలేకరులు, దారిన వెళ్లే వారు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. శ్రీనివాస్‌కు జరిగిన అన్యాయానికి న్యాయం చేస్తామని ఆయను బ్రతిమాలాడి కిందికి దింపి, స్టేషన్‌కు తీసుకెళ్లారు. దళిత యువకున్ని అకారణంగా చితకబాదిన సంఘటనపై దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి. హుజురాబాద్ డివిజన్ పరిధిలో అనేక చోట్ల మంటపాల వద్ద డిజె సౌండ్ సిస్టాలు మారుమ్రోగుతున్నాయని, మామిండ్లవాడలో దళితబిడ్డ శ్రీనివాస్ ఇంకా సౌండ్ కనెక్షన్ ఇవ్వకముందే చితకబాదిన సంఘటనపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఫ్రెండ్లీ పోలీస్‌కు ఇలాంటి సంఘటనలు మాయని మరకలుగా మిగులుతాయని పలువురు దళితసంఘాల నాయకులు వాపోతున్నారు.

# మొదలైన పూల జాతర

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త



తెలంగాణా లో అతిపెద్ద వసంత పండుగ,ప్రకృతి పూల పండుగ బతుకమ్మ పండుగ మండలంలో ఘనంగా ప్రారంభమైంది. సంవత్సరంలో ఎన్ని పండుగలు వచ్చినా ఈ పండుగకు ఇచ్చిన ప్రాధాన్యత ఏ పండుగకు కూడా ఇవ్వరు. దేవాలయంలో దేవుడికి పూజ చేయాలంటే పూలతో చేయాలి. అటువంటి పూలకే పూజ చేసే పండుగ ఈ బతుకమ్మ పండుగ. మహాలయ అమావాస్య (పెత్రామాస) నాడు ఎంగిలిపూల బతుకమ్మ తో మొదలయ్యే ఈ పండుగ, తొమ్మిది రోజులు తొమ్మిది రకాలుగా నిర్వహించే బతుకమ్మ పండుగ తొలి రోజు ఆదివారం తీరొక్క పూలతో తీరు తీరుగా బతుకమ్మలను పేర్చుకొని ఎంగిలిపూవు బతుకమ్మ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో తామర, తంగేడు, గునుగు, బంతి తదితర స్థానికంగా దొరికే పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి వాటన్నింటినీ ఒక దగ్గర చేర్చి చుట్టూ చేరి కోలాటాలతో, సాంస్కృతిక సాంప్రదాయ ఆట పాటలతో మహిళలు, యువతులు ఆడి పాడారు. తెలంగాణా సంస్కృతికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అయిన ఈ పూల పండుగలో చిన్న పిల్లల దగ్గరనుండి పండు ముసలివారు వరకు పాటలు పాడుతూ హోరెత్తించారు, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో, చిత్తూ చిత్తూల బొమ్మ.. శివుని ముద్దులగుమ్మ.. అంటూ ఊరూ వాడా మార్మోగిపోయింది. ప్రతివీధి అందమైన రంగురంగుల బతుకమ్మలతో వర్ణ రంజితమై ఇంద్రధనస్సు తో పోటీ పడింది. ప్రధాన కూడళ్ల వద్ద పెట్టిన బతుకమ్మలు భూమాతను అలంకరించినట్లు కనిపించాయి. ఎప్పుడెప్పుడా తల్లివారింటికి వెళ్ళేది అని ఎదురుచూసిన ఆడపడుచుల రాకతో ప్రతి ఇంటా సందడి వాతావరణం నెలకొంది. మనుమలు, మనుమరాళ్ల రాకతో, పై చదువుల కొరకు ఇంటికి దూరంగా వెళ్ళిన వారందరూ ఇళ్లకు చేరేసరికి పల్లెలన్నీ కళకళలాడాయి. ప్రజలు ఉదయాన్నే ఇల్లువాకిలి శుభ్రపరచుకొని స్థానికంగా ఉండే పురోహితుల దగ్గరకు వెళ్ళి పితృదేవతలకు, తమ పూర్వీకులకు నివేదన చేసి మధ్యాహ్నం బతుకమ్మలు పేర్చారు. సాయంత్రం ఘనంగా వేడుకలు నిర్వహించుకుని, అమ్మ కానీ అమ్మ బతుకమ్మా దీవించమ్మా అని గౌరమ్మకు సాంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించి నీళ్లలో వదిలిపెట్టిన తరువాత గౌరమ్మకు నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఒకరికొకరు వాయినంగా ఇచ్చిపుచ్చుకున్నారు. తొలిరోజు జరుపుకున్న ఎంగిలిపూవు బతుకమ్మ వేడుకల్లో ప్రజల్లో ఐక్యతను చాటేలా కులమతాలకు అతీతంగా, సబ్బండ వర్గాలు, తారతమ్య బేధాలు లేకుండా ఘనంగా నిర్వహించారు. ఎంగిలిపూవు బతుకమ్మ తో గ్రామాల్లో మొదలైన సందడి తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ పండుగ తో ముగియనుంది. తొమ్మిది రోజులు తొమ్మిది రకాలుగా ఆడపడుచులు వివిధ రకాల పూలతో వివిధ రకాల నైవేద్యాలతో వేడుకలు జరుపుకోనున్నారు. ఈ తొమ్మిది రోజులు పూల జాతర ను ధూమ్ ధామ్ గా జరుపుకోనున్నారు. ఈ జాతరలో మేము సైతం రెడీ అంటూ పూలన్నీ సింగిడి పరుచుకున్నట్లు ధరణి పై విరబూస్తున్నాయి. కుంటలు చెరువులు బతుకమ్మలను అక్కున చేర్చుకోవడానికి నిండుగా ఉన్నాయి. గ్రామాల్లో సాయంత్రం వద్దనుండి అర్ధరాత్రి వరకు కోలాట పాటలతో, సాంప్రదాయ, సాంస్కృతిక నృత్యాలతో గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు క్రిక్కిరిసిపోనున్నాయి. దీనికి తోడు సోమవారం నుండి దేవీ నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. నిర్వాహకులు ఇప్పటికే దేవీ నవరాత్రులు నిర్వహించటం కోసం మండపాలను సిద్ధం చేశారు. విజయ దశమి వరకు ఫుల్ జోష్ తో పల్లెలు పులకరించబోనున్నాయి.

## నీటి సంపులో పడి ఇద్దరు బాలురు మృతి

(మొదటి పేజీ తరువాయి..)

చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే పిల్లలు ఇద్దరు మృతి చెందాలని వైద్యులు నిర్ధారించడంతో మృతదేహాలను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చిన్నారుల తండ్రి బిట్టు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# సమర్ధవంతంగా స్యాండ్ బజార్ల సహకారంతో ఇసుక సరఫరా

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**పారదర్శకంగా ఇసుక సరఫరా**

**పుష్కలంగా ఇసుక ఇందిరమ్మ ఇళ్లకు 1,100 క్రే మెట్రిక్ టన్ను**

**మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహ జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, సెప్టెంబర్21, ప్రభాత వార్త :**



జిల్లాలో గృహ నిర్మాణ పనులకు, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళు సహా అన్ని నిర్మాణాల అవసరాలకు తగి నంత ఇసుక అందుబాటులో ఉన్నదని, పారదర్శకంగా, సమర్ధవంతంగా ఇసుక సరఫరాకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో కూసుమంచి, మధిర, కామేపల్లి, సత్తుపల్లి, ఖమ్మంలలో స్యాండ్ బజార్‌లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇట్టి స్యాండ్ బజార్ లలో ఇప్పటి వరకు మొత్తం 5194 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండగా, అందులో 634 మెట్రిక్ టన్నులు వివిధ అవసరాలకు సరఫరా చేసినట్లు, ఇంకను 4560 మెట్రిక్ టన్నుల ఇసుక స్యాండ్ బజార్‌లలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి 1,100/లకే మెట్రిక్ టన్ను ఇసుక అందిస్తున్నట్లు తెలిపారు. కూసు మంచి స్యాండ్ బజార్ లో 1058 మెట్రిక్ టన్ను ల ఇసుక ఉండగా, అందులో ఇప్పటి వరకు 634 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడం జరిగిందని, 424 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నదని, అలాగే మధిర లో 1164 మెట్రిక్ టన్నులు, కామేపల్లిలో 832 మెట్రిక్ టన్నులు, ఖమ్మం లో 1500 మెట్రిక్ టన్నులు, సత్తుపల్లి స్యాండ్ బజార్‌లో 640 టన్నుల ఇసుక నిల్వ ఉందని కలెక్టర్ తెలిపారు. ఇసుక రీచ్ లను మహిళా సంఘాలకు కేటాయించి కూపన్ ల ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు సరఫరా చేస్తున్నామని, ఇసుక సరఫరా పారదర్శకతతో, సమయానికి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇసుక కొరత రాకుండా జిల్లాలో సమన్వయంతో పంపిణీ జరుగుతుందని, ఎటువంటి సమస్యలైనా ఎదురైతే వెంటనే జిల్లా స్యాండ్ కమిటీకి సమాచారం అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ పండుగ సంబరాలను పెద్ద ఎత్తున నిర్వహించనుండటంతో, జిల్లా అధికారులంతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. ఈ కారణంగా రేపు (22092025) జరగవలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి రేపు జిల్లా కార్యాలయానికి ప్రజావాణి కోసం దరఖాస్తులు ఇవ్వడానికి రాకూడదని కలెక్టర్ సూచించారు.

# యువత మాదక ద్రవ్యాల బారిన పడకండి..

## బంగారు భవిష్యత్తును.. నిర్మించుకోండి.. ఎసిపి మాదవి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

నేటి యువతరం సామాజిక మ్యాదమాలకు, చెడు వ్యసనాలకు చెరువై, బంగారు భవిష్యత్తును నిర్వీర్యం చేసుకుంటున్నారని మరికొంత మంది మద్యంమత్తు, మాదక ద్రవ్యాల బారినపడి నిండనూరేళ్లు జీవించవల్సిన జీవితాలను అర్ధంతారంగా ముగిస్తున్నారని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, బంగారు భవిష్యత్తును ఎవరికివారే స్వయంకృషితో నిర్మించుకోవాలని హుజురాబాద్ అడిషనల్ పోలీస్ కమీషనర్ వి మాధవి యువతకు విజ్ఞప్తి చేసారు. ఆదివారం తెల్లవారుజామున ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో ఎసిపి మాదవి జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణగౌడ్, రూరల్ సిఐ లక్ష్మినారయణల ఆధ్వర్యంలో 20 మందికిపైగా పోలీసులు కార్టన్‌సెర్చ్ నిర్వహించి, ఇళ్ళిళ్ల సోదాలు చేసారు. గ్రామంలో పలురకాల తగిన దస్తావేజులు లేని 88వాహానాలను సీజ్ చేసారు. ఈ సందర్బంగా ఎసిపి మాదవి మాట్లాడుతూ 16ట్రాక్టర్లు, 72 ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. నెంబర్ ప్లేట్స్ లేని చాలన్‌లు ఉన్న, ఇన్సూరెన్స్ లేని వాహానాలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ట్రాక్టర్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఇందిరమ్మ ఇండ్లకు, ఇతరత్ర ఇసుక రీచ్ పాయింట్ల నుండి ప్రభుత్వం నుండి కొనుగోలు చేసిన ఇసుకను మాత్రమే రవాణ చేయాలని, దొంగచాటుగా అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణ చేస్తే.. తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఎసిపి మాధవి ఇసుక అక్రమ రవాణదారులను హెచ్చరించారు. గ్రామాలలో ఉన్నత



చదువులు చదివిన యువత సమయాన్ని వృదా చేయకుండా మరో ఆరుమసాలో, యడాదో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులలో చేరి, మీలో ప్రతిభను మరింత పెంచుకోవాలని ఆమె విజ్ఞప్తి చేసారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై దృష్టి సారించాలని ఆమె విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వ మోటర్ నిబంధనల చట్టం ప్రకారంగా ప్రతి వాహానానికి అన్ని విధాల దృవీకరణ పత్రాలు ఉండాలని, వాహానాలు నడిపే డ్రైవర్లకు లైసెన్స్ కల్గి ఉండాలని ఆమె గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణ చేస్తే.. కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎసిపి మాధవి హెచ్చరించారు. ఈ కార్టన్ సెర్చ్ కార్యక్రమంలో ఎస్సై క్రాంతికుమార్, స్పెషల్ ప్రోటక్షన్ ఫోర్స్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# దసరా సెలవుల్లో చోరీల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేసి తమ సొంత ఊళ్లకు వెళ్తుంటారు. ఈ సమయంలో చోరీలను నివారించడానికి కరీంనగర్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. పండుగకు వెళ్లే ప్రజలు దొంగల బారిన పడకుండా ఉండటానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచనలు జారీ చేశారు.

**ఇంటి భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:** మీరు ఊరెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్‌లో తప్పకుండా సమాచారం ఇవ్వండి. ఇది పెట్రోలింగ్ బృందాలు మీ ఇంటిపై ప్రత్యేక నిఘా ఉంచడానికి సహాయపడుతుంది. .. మీ ఇంటిపై నిఘా ఉంచమని మీ ఇరుగుపొరుగు వారికి చెప్పండి. వారి సెల్ ఫోన్ నంబర్లు మీ దగ్గర ఉంచుకోండి. మీ ఇంటికి సంబంధించిన ఏవైనా అనుమానాస్పద విషయాలు ఉంటే వెంటనే మీకు తెలియజేయమని చెప్పండి. మీరు ఊరెళ్లేటప్పుడు ఇంట్లో ఎక్కువ డబ్బు, బంగారం ఉంచకుండా వాటిని బ్యాంకు లాకర్‌లో భద్రపరచడం ఉత్తమం. బీరువా తాళాలను ఇంట్లో పెట్టకుండా మీతో తీసుకెళ్లండి. .. ఊరెళ్తున్నట్లు సోషల్ మీడియాలో, వాట్సాప్ స్టేటస్‌లలో పెట్టకండి. ఇది నేరగాళ్లకు మీ ఇల్లు ఖాళీగా ఉందని తెలియజేస్తుంది .. ఇంటికి తాళం వేసినప్పుడు, ఇంట్లోని ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచడం మంచిది. అలాగే, తాళం బయటకు కనిపించకుండా డోర్ కర్టెన్ వేయండి. .. కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలను నివారించవచ్చు. ఈ విషయంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు సహకరించాలని పోలీసులు కోరారు. .. ఉదయం పూట పేపర్లు, పూల మొక్కలు అమ్మేవారి రూపంలో లేదా రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులపై నిఘా ఉంచండి. అలాంటి అనుమానితుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. పోలీసులకు ప్రజలు సహకరించాలని, నిరంతరం సమన్వయంతో ఉంటే చోరీలను నియంత్రించడం సాధ్యమవుతుందని పోలీసులు పేర్కొన్నారు.

# ఎక్కడ ఎన్నికలు జరిగిన విజయదుందుభి మోగిస్తున్న బిజెపి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలం

స్థానిక ఎన్నికల్లో బిజెపిని విజయతీరాలకు చేరుస్తాం

బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన బిజెపి విజయదుందుభి మోగిస్తుందని బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం అన్నారు. ఆ స్పూర్తితో తెలంగాణాలో కమలం జెండా ఎగురవేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి నూతన జిల్లా ప్రధాన కార్యదర్శిగా పల్లె సదానందం ఆదివారం బాధ్యతలు చేపట్టిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన 6గ్యారెంటీలు, 420హామీల అమలులో ఘోరంగా విఫలం అయ్యిందని అన్నారు. రైతులకు సరిపడా యూరియా అందించడకుండా



చేతులెత్తేసిందని ఆరోపించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కోరినంత యూరియాను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సకాలంలో రాష్ట్రానికి సరఫరా చేసిందని, అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ నిర్ణయాల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 30ఏళ్లుగా పార్టీలో వివిధ హోదాల్లో పని చేసిన తనను గుర్తించి కీలకమైన జిల్లా ప్రధాన కార్యదర్శి బాద్యతలు అప్పగించడం పట్ల సదానందం సంతోషం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే భారతీయ జనతాపార్టీ అభ్యర్థులందరిని భారీ మెజారిటీతో విజయతీరాలకు చేరుస్తామని అన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి బాపూజీ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి అధ్యక్షులు బండారి రాజమల్లు, ప్రధాన కార్యదర్శి బూర్ల దామోదర్, కోశాధికారి అన్నల్ దాస్ శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కానిగంటి నారాయణ, తుమ్మ కొమురయ్య, గోలి నాగేశ్వరరావు, గుండేటి ప్రభాకర్, యాకనపల్లి శీను, వడ్నాల రాజయ్య, వడ్నాల రాజేశం, ఆడేపు రాజేశం, మానాల ప్రభాకర్, బూర్ల శ్రీనివాస్, వేముల మల్లేశం, చందు మోహన్ కృష్ణ, నారాయణ, రఘు, బడుగు శ్రీనివాస్, అయిందాల సదానందం, మహిళా నాయకురాలు తౌటం శాంత, యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు గుండేటి శంకర్, యువజన సంఘం అధ్యక్షులు మాటేటి సతీష్, ప్రధాన కార్యదర్శి బొద్దుల వేణు, కోశాధికారి తాటికొండ రవీందర్ తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు

## బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య

మానకొండూర్: ప్రభాతవార్త :



మండలంలోని ముంజంపల్లి గ్రామంలో గట్టు నరసమ్మ(85)అనే వృద్ధురాలు కుటుంబ కలహాలతో బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు మానకొండూర్ ఎస్ఐ స్వాతి ఆదివారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు...ముంజంపల్లి గ్రామానికి చెందిన గట్టు నర్సమ్మ వృద్ధురాలు ఈ నెల 17న తిమ్మాపూర్ మండలం పొరండ్ల గ్రామంలోని తన కూతురు దగ్గరకు వెళ్ళింది. 19న సాయంత్రం తిరిగి ముంజంపల్లికి వచ్చి గ్రామ శివారులోని ఓ రైతు వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఆదివారం ఉదయం నర్సమ్మ మృతదేహం వ్యవసాయ బావిలో లభించడంతో మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. నర్సమ్మ కుటుంబ సమస్యలతోనే కలత చెంది మానసికస్థితి బాగాలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు చిన్న వెంకటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సిఐ సంజీవ్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ స్వాతి తెలిపారు.

## వికారాబాద్‌లో యువకుడి ఆత్మహత్య

చందుర్తిలో విషాదం

చందుర్తి సెప్టెంబరు : 21 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు వికారాబాద్ అటవీ ప్రాంతంలో నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం మండల కేంద్రం చెందిన ధ్యావన పల్లి అరవింద్ (30) అనే యువకుడు సాఫ్ట్ వేర్ కంపెనీలో చేస్తున్నాడు. ఈ నెల 19న కుటుంబ కలహాలతో ఇంట్లో నుండి వెళ్ళాడు. వికారాబాద్ అటవీ ప్రాంతంలో నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడినట్లు అక్కడి పోలీసులు గుర్తించగా చందుర్తి లో ఉంటున్న తల్లిదండ్రులకు ఆదివారం సమాచారం అందించారు. మృతుడి భార్య గర్భవతిగా ఉన్నట్లు పేర్కొన్నారు. అరవింద్ మృతితో చందుర్తిలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## బతుకమ్మ కోలలపంపిణీ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మ్తండలం లోని గంగారం గ్రామంలోగౌడ కాలనీలు, యాదవ్ నగర్, ముదిరాజ్ కాలనీలు, ఎస్సీ కాలనీలు, బిసి కాలనీలు, లక్కామారికాపు కాలనీ కోలాటం మహిళ బృందాలకు సీనియర్ పాత్రికేయులు బాలే శివప్రసాద్ ఆధ్వర్యంలో వారి సొంత ఖర్చులతో స్థానిక నాయకులు, గ్రామస్తుల చేతుల మీదుగా మహిళ కోలాటం బృందాలకు కోలలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ వారి తల్లిదండ్రుల బాల చంద్రమ్మ ఐలయ్యల జ్ఞాపకార్థం గ్రామంలోని మహిళలందరకి కోలలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు ముస్కే రవి, మేడి అశోక్ గౌడ్, ముస్కు మధుకర్, అనుముల చంద్రయ్య, గుడ్ల శ్రీనివాస్, అనుముల రాజిరెడ్డి, ఆవుల రామన్న, చీర ఓదెలు, రానవేన రామస్వామి, కూస సతీష్, ఎండి రహీం ఖాన్, నోముల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలంలోని వంతడుపుల గ్రామ శివారులో గల బిక్క వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసినట్లు స్థానిక ఎస్సై తెలిపారు. ట్రాక్టర్ యజమాని ముద్దాల అజయ్ మరియు డ్రైవర్ దాసరి సిద్ధార్థలపై కేసు నమోదు చేసుకుని రిమాండ్ కు తరలించామని అన్నారు. అక్రమ ఇసుక తరలిస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మార్గదర్శిలో బతుకమ్మ సంబరాలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

గోదావరిఖని 5వ ఇంక్లయిన్‌లోని మార్గదర్శి విద్య విహార్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ లక్కాకుల రవి మాట్లాడుతూ బతుకమ్మ విశిష్టతను తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థినీలు, ఉపాధ్యాయినీలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన, ఆట పాట వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## గో ఆధారిత ఎరువులనే వాడాలి

### గో సేవ ములుగు జిల్లా ప్రముఖ్ రామగిరి శ్రీనివాస్

**ములుగు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**



రైతులు పంటలకు గో ఆధారిత ఎరువులను వాడాలని గో సేవ ములుగు జిల్లా ప్రముఖ రామగిరి శ్రీనివాసు సూచించారు. రైతు సోదరులు యూరియ కొరకు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాని యూరియ ఇతర రసాయనాలు వడకం వల్ల భూసారం దబ్బతింటుందని ఆయన పేర్కొ న్నారు. రసాయన ఎరువులు అదికంగా వడితే క్యాన్సర్ వచ్చె అవకాశం ఉంది. కనుక దేశవాలి ఆవు గోమయం, గోమూత్రాల తో "జీవామృతం" తో మంచి పంటలు పండు తాయి. భూమి సారవంతంగా తయారు అయి అధిక దిగుబడి వస్తుంది. ఒక ఆవు తో 30 ఎకరాల భూమి సాగు చేయవచ్చు .ఒక గ్రాము ఆవు పేడలో 3 కోట్ల బాక్టీరియా లభిస్తుందని, ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీ సుభాష్ పాలేకర్ నిరూపించారు. రైతులు గో ఆధారిత వ్యవసాయం చేసి పండిచిన పంటలను తెలంగాణా గో సేవా విభాగం మంచి రేటు కు కొంటుంది .ఆసక్తి కలిగిన రైతు సోదరులకు ఉచితంగా శిక్షణ ఇస్తుందని ఆయన తెలిపారు.

## వైభవంగా ప్రారంభమైన పూల పండుగ బతుకమ్మ సంబురాలు





**ప్రభాతవార్త ఏటూరునాగారం సెప్టెంబర్ 21:**

మండల కేంద్రంలో వైభవంగా పూల పండుగ, బతుకమ్మ సంబరాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. స్థానిక శివాలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణం, రామాలయం ,బొడ్రాయి సెంటర్ ,బస్టాండ్ సెంటర్ నందు వివిధ ప్రధాన కూడళ్ల వద్ద మహిళలు చిన్నారులు బతుకమ్మలతో సందడి చేశారు . మొదటిరోజుఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజులపాటు కొనసాగి సద్దుల బతుకమ్మతో బతుకమ్మ పండుగ ముగుస్తుంది . మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా మహిళలు, చిన్నారులు తీరక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో ,కోలాటాలతో ,నృత్యాలు చేస్తూ,ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. .బతుకమ్మ పండుగ సందర్భంగా ఆయా కమిటీల వారు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## పిత్రు అమావాస్య అన్నప్రసాద వితరణ

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలో పిత్రు అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని బస్ స్టాండ్ సమీపంలో అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా గోపూజ, అన్నపూర్ణ మాత పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 1000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకతగా, పర్యావరణ హిత దృక్పథంతో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వాడటం జరిగింది. ఈ సందర్భంగానిర్వాహకులు మాట్లాడుతూ ప్రతీ అమావాస్య రోజున పట్టణంలోని వివిధ కూడళ్లలో ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ సత్కార్యం ద్వారా పిత్రు దేవతల అనుగ్రహం లభించి, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం మరింత విస్తరించాలని ఆకాంక్షి స్తున్నామన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మూడు తరాల ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారన్నారు. కన్న కలలు తీరకముందే తుది శ్వాస విడిచారని అనేక ఉద్యమాల్లో క్రియాశీలకంగా నిలిచిన బాపూజీ బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తన సర్వస్వం ధారపోశారన్నారు. తన జీవితకాల అంతా ప్రజల కోసమే తపించారని తెలంగాణ తొలి తరము ఉద్యమకారులు బాపూజీ ఒకరని తెలంగాణ విముక్తి కల్పించేందుకు నిజాం పాలకులను ఎదిరించారన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమకారులకు ఆదర్శంగా నిలిచారన్నారు. స్వాతంత్ర సమరయోధునిగా, సీనియర్ నేతగా తన ప్రభావాన్ని చూపగలిగారన్నారు. లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ నాయకులు అన్నం అనిల్, ఎంబేరి నాగభూషణం, ఆడెపు మధు, రుద్ర శ్రీనివాస్, ముల్క ప్రసాద్, ధనుంజయ్, రమేష్,గడ్డం మధు, గుంటక ప్రసాద్, శ్రీ వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వైభవంగా, బతుకమ్మ వేడుకలు.

**గోవిందరావుపేట ప్రభాతవార్త** తెలంగాణలో ఎన్నో ఏళ్ల నుండి సంస్కృతి, సాంప్రదాయబద్ధంగా చేస్తున్న మహిళల ప్రాధాన్యమైన పండుగ బతుకమ్మ పండుగ. మండలంలో ఆదివారం నాడు ఎంగిలిపూల బతుకమ్మ ఏర్పాటు కోసం మండలంలోని గ్రామాలలోని ప్రజలు వివిధ రకాల పూలు సేకరించి ఎంగిలిపూల బతుకమ్మను ఎంతో వైభవంగా తీర్చిదిద్ది బతుకమ్మ వేడుకలు సాయంత్రం ఘనంగా నిర్వహించినారు. బతుకమ్మ పండుగ సందర్భంగా, గ్రామాల్లో ఉదయాన్నే పూలు తీసుకొచ్చి బతుకమ్మను పేర్చి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. మండలంలో ఉన్న గ్రామాలలో పసర, అభ్యుదయ కాలనీ, రాంపూర్ బొడ్రాయి, గోవిందరావుపేట, చల్వాయి ఆలయాలలో, కమిటీ ఏర్పాటు చేసిన బతుకమ్మలను పెట్టి మహిళలు, యువతులు, పాటలు పాడి ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. డీజే బాక్సులు ఏర్పాటు చేయడంతో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం బతుకమ్మలను వాగులలో నిమజ్జనం చేసి ప్రసాదాలు పంపిణీ చేశారు.

# కోరుట్ల వార్త



## మొదలైన బతుకమ్మ వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రంలో భాద్రపదమాసం అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ బతుకమ్మ (గౌరమ్మ) పండుగ, సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది.రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం ఈ పాటల్లో ఉన్నాయి. గత వెయ్యేళ్లుగా బతుకమ్మను తెలంగాణాలో ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. ఈ బతుకమ్మ వేడుకలు కోరుట్ల పట్టణంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని అన్ని వీధుల్లో బతుకమ్మలను ఏర్పాటు చేసుకొని మొదటి రోజు ఎంగిలిపువ్వు బతుకమ్మలో భాగంగా మహిళలు, యువతులు, చిన్నారులు నృత్యాలు చేసి ప్రసాదాలు పంపిణీ చేసుకున్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ మంత్రి వర్యులు వర్ధంతిని మండలంలోని కొండాపూర్ గ్రామ పద్మశాలి సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో, ముల్కీ ఉద్యమంలో,నిరంకుశ నిజాం వ్యతిరేక పోరాటంలో, క్విట్ ఇండియా , నాటి తెలంగాణ తొలి, మలిదశ,తెలంగాణ విమోచన ఉద్యమాల్లో కీలక పాత్రలు పోషించి జీవితాంతం తెలంగాణ సమస్యలపై పోరాటం చేశారన్నారు. న్యాయవాది వృత్తిని చేపట్టి, ఆనాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన వారి పక్షాన కేసులను వాదించి గెలిపించేవారని, నిజాం నిరంకుశ పాలనపై నిప్పుల వర్షం కురిపిస్తూ, ఆయన పాలన అంతానికి తిరుగుబాటు చేసి, నిజాం ప్రభువుపై బాంబులు విసిరిన ధైర్యశాలి బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అనుమల్ల విలాస్, అనుమల్ల బుచన్న, గుండేటి గంగాధర్, తాజా మాజీ సర్పంచ్ ద్యావనపెల్లి అభిలాష్, వంగరి కృష్ణ, రాజేందర్, రమేష్, ప్రశాంత్, తుకారాం, సభ్యులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ఎంతో గొప్పది

-అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కులను వినియోగించుకోవాలి

-తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులను అవగాహనా చేసుకొని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు, చుమహమ్మద్ ఇమ్రాన్ అన్నారు. ఆదివారంజిల్లాలో కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఇమ్రాన్ పాల్గొనిడా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో ఘన నివాళ్లు అర్పించి మహానుభావుని సేవలను స్మరించారు. ఈ సందర్భంగా డిక్కీ కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతుడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలి అని ప్రతి ఆదివారం అంబేడ్కర్ స్మరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాయకుంటే పీడిత వర్గాలు అన్ని అడవుల్లో పశువుల కాపరులుగా మిగిలిపోయేవారని అన్నారు. ఈ కార్యక్రమానికి మేము ఆహ్వానించాగానే ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి విచ్చేసి విజయ వంతంగా ముందుకు తీసుకు వెళ్ళుటకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతా భివందనాలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథి ఎం డి ఇమ్రాన్ మాట్లా డుతూ భారత రాజ్యాంగంలో అంబేద్కర్ కల్పించిన హక్కులను సాధించు కొనుటకు ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలన్నారు. అవగాహణతో పోరాడి హక్కులను సాధించుకోవాలన్నారు. ప్రతి ఆదివారం రాజ్యాంగ నిర్మాత మహా మేధావి కార్యక్రమ్మాన్ని నిర్వాహకులు డిక్కీ కోఆర్డినేటర్ నల్ల శ్యాంకి అభినందనలు తెలిపారు. కార్యక్రమం లో భాగంగాతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేనేని రవీందర్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం యువత చెడు మార్గంలో ప్రయాణిస్తూ విలువలు, ఆశయలు లేకుండా జీవితం కొనసాగించడం ఆందోళన కలిగించే అంశామన్నారు. ప్రతి ఆదివారం కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా నిర్వీరామంగా కొనసాగుతున్న అంబేద్కర్ స్మరణం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయులను కీర్తించాలని కోరారు. ప్రతి ఒక్కరు గొప్ప ఆశయంతో ముందుకు నడవాలి





అని అన్నారు. అనంతరం టి డబ్ల్యు జె ఎఫ్ ఆర్గనైసింగ్ సెక్రటరీఆముదం లింగారెడ్డి, మాట్లాడుతూ భారత సమాజంలో సామాజిక వివక్షత, మహిళా వివక్షత అనేక వివక్షతలు క్రోడీకరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మంచి రాజ్యాంగం అందించావారని అన్నారు. అంబేద్కర్ మహనీయుని సేవలు ప్రతి ఆదివారం స్మరించుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ద్యావర సంజీవరాజు, రేణిగుంట శ్రీనివాస్, సహాయ కార్యదర్శి, తెలంగాణ శక్తి ఎడిటర్ ఆనంతుల కాంతారావు మట్టిపూలు ఎడిటర్ తక్కళ్ల దేవయ్య , విజన్ ఆంధ్ర జిల్లా స్టాఫర్ మర్రిపల్లి శ్రీనివాస్, ప్రజా తెలంగాణ టీవీ సీఈవో, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అజామ్, డిస్టిక్ బ్యూరో హాకీమ్, స్టూడెంట్ అకాడమీ, రిపోర్టర్ ఖలీల్ ఉద్దీన్, మొహమ్మద్ షాహిద్ అలీ,ఎండీ అబ్దుల్లా, ఎండీ నయీమ్, బరిసే కళావేదిక జిల్లా అధ్యక్షులు పులి గోవర్ధన్, రిటైర్డ్ ఎంఈఓ మద్దెల నారాయణ,జిల్లా ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాయితి శ్రీనివాస్, ,కంటె అంజయ్య, ,నల్ల సురేష్, చెనల్ల సుమన్, బొట్ల విజయ్, రతన్, సంకె మహేష్, దాసండ్ల కమలాకర్,లక్కం సురేష్, దుమాల గంగాధర్, కండ్లే హన్మంతు, తదితర అంబేద్కర్ వాదులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## విశ్వకర్మ దేవాలయ ఆవరణలో స్వచ్ఛభారత్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సేవ పక్వాడ్ అభియాన్‌లో భాగంగా బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ దేవాలయ ప్రాంత ఆవరణలో స్వచ్ భారత్ కార్యక్రమాన్ని యువ మోర్చా అధ్యక్షులు అనిల్ కుమార్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, సేవా పక్షం రామగుండం అసెంబ్లీ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 90మిలియన్ మరుగు దొడ్లలు నిర్మించిన ఘనత ప్రధాని మోడీ ప్రభుత్వానిదేనని అన్నారు. స్వచ్ఛ భారత్‌ను దేశ వ్యాప్తంగా కొనసాగించాలని మంచి సంకల్పంతో ప్రధాన మంత్రి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మూకిరి రాజు, మారేపల్లి శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల కుమార్, లింగం నాయకులు గంధం శంకర్, చెట్టిపల్లి నాగేందర్, దూడపాక కుమార్, ఆకుల అఖిల్ గౌడ్, ధనుష్, దావు రాజిరెడ్డి, నాదేం నర్సన్న, ముత్యాల బాలయ్య, రాజమౌళి, ముదం సత్తయ్య తదితరులున్నారు.

## విద్యుత్ అధి కారుల నిర్లక్ష్యం

ట్రాన్స్ఫర్మర్ కాలిపోయి పది రోజులైనా పట్టించుకోవట్లేదు

రేచపల్లి రైతు ఆవేదన

సారంగాపూర్ ప్రభాత వార్త:



మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన అన్నవేని మల్లయ్య అనే రైతు పది ఎకరాల్లో వరి సాగు చేస్తున్నాడు దీనికి పది రోజుల క్రితం పొలం వద్ద ఉన్న ట్రాన్స్ఫర్మర్ కాలిపోవడం తో విద్యుత్ అధికారుల కు సమా చారం ఇవ్వగా వారు వారం రోజుల తర్వాత వచ్చి మరమ్మత్తుల చేపించి పెట్టారు మళ్ళీ ఆ ట్రాన్స్ఫర్మర్ మళ్ళీ రెండు రోజుల కు మళ్ళీ కాలిపోవడం తో మళ్ళీ రెండవ సారి విద్యుత్ అధికారులు కి సమాచారం ఇవ్వగా ఇప్పటి కి పది రోజులు గడుస్తున్న ట్రాన్స్ఫర్మర్ మరమ్మత్తులు చేపించడం లేదని రైతు వాపోతున్నాడు పది రోజులనుంచి పంట కు నీరు లేకపోవడం తో వరి చేతి కి వచ్చే సమయం లో పంట ఎండిపోతుంది అని తన ఆవేదన, ఆందోళన, వ్యక్తం చేసారు త్వరిత గతిన ట్రాన్స్ ఫార్మర్ రిపేరు చేపించాలని అన్నారు

## వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేపించిన ఎమ్మెల్యే

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు దూళికట్ట సింగల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో కీచులాటపల్లి వడ్కా పూర్ గ్రామల మధ్యలో వంతెనను మంజూరు చేపించిన సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్ మాట్లాడుతూ కీచులాటపల్లి వడ్కాపూర్ గ్రామల మధ్యలో వంతెన నిర్మాణం కొరకు 50 లక్షల రూపాయలు మంజూరు చేపించిన విజయరమణా రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పుల్లూరి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ వడ్కాపూర్ కీచులాటపల్లి మధ్య వంతెన చిరకాల సప్నం అని అన్నారు.వడ్కాపూర్ కీచులాటపల్లి ప్రజల పక్షాన ఎమ్మెల్యే విజయరామణా రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కీచులాటపల్లి తాజా మాజీ సర్పంచ్ కొత్త రవి,యూత్ కాంగ్రెస్ జూలపల్లి మండల అధ్యక్షులు గగి రెడ్డి దేవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొండ్ర సంతోష్,కందుకూరి అంజయ్య,మల్లెత్తుల కొమురయ్య, కీచులాటపల్లి మాజీ ఉప సర్పంచ్ కొత్త శ్రీనివాస్,దుగ్యాల శ్యామ్ రావు,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,కనకట్ల నర్సింహం,అమరగాని లింగయ్య గౌడ్,జెట్టి సతీష్,వేల్పుల లింగయ్య,అమరగాని సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు కార్మికులకు దసరా.. దీపావళి బోనస్ ఇవ్వరా

కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు శనిగల శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు దసరా, దీపావళి బోనస్ ఇవ్వరా అని కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు శనిగల శ్రీనివాస్ ప్రశ్నించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సింగరేణిలో అన్ని విభాగాల్లో పర్మనెంట్ కార్మికులతో సమానంగా ఉత్పత్తి, ఉత్పాదకతలో కాంట్రాక్ట్ కార్మికులు శ్రమిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం, సింగరేణిలో గెలిచిన గుర్తింపు సంఘాలు కాంట్రాక్ట్ కార్మికులను కరివేపాకులాగా వాడుకొని వదిలేస్తున్నాయని అన్నారు. సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వ విధానాలను ఈ సందర్భంగా ఆయన వ్యతిరేకించారు. అడ్వాన్స్, బోనస్‌లతో పర్మినెంట్ కార్మికులు పండగ చేసుకుంటే ఏమీ లేక కాంట్రాక్ట్ కార్మికులు పస్తులు ఉండాలా అని ప్రశ్నించారు. వెంటనే సింగరేణి యాజమాన్యం లాభాల్లో వచ్చిన వాటా నుండి కాంట్రాక్ట్ కార్మికులకు గత సంవత్సరం ఇచ్చిన మాదిరిగా ఈ సంవత్సరం కూడా 10 వేల రూపాయలు బోనస్‌గా ప్రకటించే విధంగా ప్రభుత్వ మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు చొరవ చూపాలని, ఒకవేళ బోనస్ ప్రకటించకపోతే భవిష్యత్తు ఉద్యమాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

## బంగారు పతకాలు సాధించిన తెలుకుంట కేజీబీవీ విద్యార్థినిలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లాలోని పొన్నాల గార్డెన్ లో శనివారం రోజున ఉమ్మడి కరీంనగర్ జిల్లా 69వ ఎస్ జి ఎఫ్ అండర్ 14,అండర్17 ఇయర్స్ బాలుర,బాలికల తైక్వాండో గేమ్స్ నిర్వహించడం జరిగింది.ఇందులో అండర్17 ఇయర్స్ విభాగంలో తెలుకుంట కేజీబీవీ పాఠశాలకు చెందిన10వ తరగతి విద్యార్థినిలు కె. సాత్విక బంగారు పతకం,సిహెచ్.జ్యోత్స్న బంగారు పతకం,9వ తరగతి విద్యార్థినిలు సిహెచ్.మనస్విని బంగారు పతకం,జి.వేధిత బంగారు పతకం,ఎ.సంజనా వెండి పతకం,అండర్ 14 ఇయర్స్ విభాగంలో బి. వైష్ణవి 9వ తరగతి విద్యార్థిని బంగారు పతకం,8వ తరగతి విద్యార్థిని జి. సహస్ర వెండి పతకం,జూపిటర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన తోట సుశాంత్ 6వ తరగతి విద్యార్థికి వెండి పతకం సాధించారు.ఇందులో నల్గొండ జిల్లాలో జరిగే అండర్17 ఇయర్స్ బాలుర,బాలికల రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొంటారు. నిజామాబాద్ జిల్లాలో జరిగే అండర్ 14 ఇయర్స్ బాలుర,బాలికల తైక్వాండో పోటీలలో పాల్గొంటారు.వీరిని జిల్లా యువజన, క్రీడా సమైఖ్య అధికారి సురేష్ , ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కె. లక్ష్మణ్ ,జిల్లా సెక్రెటరీ దాసరి రమేష్,జూలపల్లి మండల ఎంఈఓ సరస్వతి వీరిని అభినందించారు. అని పెద్దపల్లి జిల్లా కోచ్,జనరల్ సెక్రెటరీ నేవూరి సతీష్ కుమార్ తెలిపారు.

# కొండా లక్ష్మణ్ సేవలు మరువలేనివి

## ఘనంగా కొండా లక్ష్మణ్ వర్ధంతి వేడుకలు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు ఎనలేనివి, మరువ లేనివని పలువురు నేతలు అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పట్టణం లోని పాత బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి ఆదివారం కాంగ్రేస్ నాయకులు, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈసందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత కార్మికుల సంక్షేమం కోసం,చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం 1952లో ఆప్కో ను స్థాపించారని పేర్కొన్నారు.అలాగే



ఇతర చేతి వృత్తుల వారి కోసం వారిని సహకార రంగ పరిదిలోకి తీసుకవచ్చి ఎంతోమేలు చేశారని కొనియాడారు.ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం,తిపిరెడ్డి అంజిరెడ్డి,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్,పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపెల్లి రాజారాం,నాయకులు గౌతమ్, నాగరాజు,ఆడెపు రమణ,గాజా రాజారెడ్డి, జాకీర్,ముఖీమ్,మహేందర్,తాంద్ర నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

ఆటల్లో గెలుపు ఓటములు సహజం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



డ్రగ్స్ కు వ్యతిరేకంగా జే పి ఎల్ (జగిత్యాల ప్రీమియర్ లీగ్) క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న స్ట్రీట్ బాయ్స్ టీం కు స్పాన్సర్ గా వ్యవహరిస్తున్న కే . ఎల్. సంస్థల అధినేత కొండ లక్ష్మణ్ ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ మాట్లాడుతూ యువత చెడుదోవన వెళ్లకుండా సరైన మార్గంలో ప్రయాణించాలని సమాజంలో యువత అవసరం ఎంతో ఉందని వారు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని క్రీడల లో పాల్గొనడం వలన శారీరక దృఢత్వము మరియు మానసిక ఉల్లాసం భిస్తుందని అన్నారు.

## ఓదెల రైల్వే స్టేషన్ లో మద్యం సేవిస్తున్న సిబ్బంది

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల రైల్వే స్టేషన్ లో సౌత్ సెంట్రల్ రైల్వేలో ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్గా (టీటీఈ) పిలవబడే సిబ్బంది గత కొద్దిరోజులుగా ఓదెల రైల్వే స్టేషన్ టికెట్ బుకింగ్ లో మద్యం సేవించే అడ్డాగా తయారు చేశారు, గత కొద్ది రోజులుగా ఈ తతంగం జరుగుతున్న దీనిపై నిఘా పెట్టే తీరే లేకపోవడం వీరి ఇష్ట రాజ్యానికి స్టేషన్ బుకింగ్ కార్యాలయం గది వేదిక అయింది. దీనిని స్థానికులు కొంతమంది ఆదివారం గమనించి వారిని నిలతీయడంతో వారితో వాదిస్తూ ముఖానికి చేతులు అడ్డుపెట్టుకొని ముఖాలు కొందరి కనబడకుండా జాగ్రత్త వహించిన లాభం లేకపోయింది దీనిపై రైల్వే అధికారులు విచారణ చేపడితే అసలు తతంగం బయటపడే అవకాశం ఉందని అదేవిధంగా ఇలాంటి ఒక బాధ్యత గల రైల్వే సిబ్బంది చేయడం ఇది ఇంకా ఎన్ని రోజులుగా నడుస్తుందో నాని వారిపైన విచార చేపట్టి రైల్వే ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు తెలిపారు

## మార్గదర్శిలో బతుకమ్మ సంబరాలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**గోదావరిఖని 5వ ఇంక్లయిన్‌లోని మార్గదర్శి విద్య విహార్ ఉన్నత పాఠశాలలో బతు కమ్మ సంబరాలు ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సి పల్ లక్కాకుల రవి మాటా ్లడుతూ బతుకమ్మ విశిష్టతను తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థినీలు, ఉపాధ్యాయినీలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన, ఆట పాట వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



## నిషేధిత ఔషధాలు విక్రయించవద్దు

-నిబంధనలకు వ్యతిరేకంగా విక్రయాలు చేస్తే

దుకాణాలు సీజ్ చేసి లైసన్ రద్దు చేస్తాం

-జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉపేందర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ నిబంధన ప్రకారం ఔషధాలు విక్రయించాలని జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని పలు చోట్ల కోరుట్ల పట్టణంలోని పలు ఔషధ దుకాణాలపై జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వ హించారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలోని పలు మెడికల్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లా డుతూ కొన్ని మందుల నమూనాలను సేకరించి టెస్టింగ్ నిమిత్తం లాబరేటరీ పంపించడం జరుగుతుందని తెలిపారు. అర్హత ఉన్న వైద్యులు రాసిచ్చిన చీటీ మేరకు ఔషధాల అమ్మకాలు చేపట్టాలని అన్నారు. తనిఖీల్లో పలు రకాల రికార్డులను పరిశీలించడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఔషధాలు అధిక ధరలకు విక్రయించరాదు ఎక్స్పైర్ తేదీ గడిచిపోయిన మందులను ఎట్టి పరిస్థితులలో విక్రయించరాదు ప్రభుత్వం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. నకిలీ ఔషధాలను విక్రయిస్తే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు దుకాణాలను సీజ్ చేసి అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

## కొండా బాపూజీ వర్ధంతి వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయం సమీపంలో ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండ బాపూజీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దాసరి ఉష పాల్గొని మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం పాటుపడాలని సంఘం ఐక్యంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆడేపురాజు పద్మశాలి సంఘం మండలఅధ్యక్షులు సబ్బని రాయమలు మండలప్రధాన కార్యదర్శి బైరిరాజావీరు శ్రీరాంపూర్ గ్రామశాఖ అధ్యక్షులు గోలిసుధాకర్ పద్మశాలిసంఘం నాయకులు బైరికుమారస్వామి గోలిరమణయ్య చిలువేరుసంపత్ కుమార్ సబ్బనిశంకర్ ఒడ్నాలశ్రీనివాస్ గాజులశ్రీనివాస్ గోలికేశవులు గుడ్లశ్రీనివాస్ కాగితపురాజమోళి సంగం శ్రీనివాస్ చేరాలశంకర్ గుడ్లనరేష్ ఎలగందులనగేష్ బండిమొగిలి గౌడరవీందర్ తదితరులు పాల్గొన్నారు






## ఆర్టీసీ ఆధ్వర్యంలో గానుగాపూర్ యాత్ర

**ఆర్టీసీ డిపో మేనేజర్ దేవరాజ్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రజలకు,భక్త మహాశయులకు ఈ నెల 24న బుధవారం గనుగాపూర్ శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయం దర్శనంకై స్పెషల్ యాత్ర సూపర్ లగ్జరీ బస్ ఏర్పాటు చేయడమైనదని డిపో మేనేజర్ దేవరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన యాత్ర వివరాలు వెల్లడించారు..రెండు రోజుల యాత్ర ప్యాకేజ్‌లో భాగంగా.. 1.బీదర్.. స్వయంభు వినాయక ఆలయం,శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం.2. హుమ్నాబాద్..మాణిక్ ప్రభు ఆలయం 3.గుల్బర్గా.. గనుగపూర్‌దత్తాత్రేయ ఆలయంలు ఉన్నాయని తెలిపారు. కాగాదర్శనం నిమిత్తం సూపర్ లక్షరీ బస్ ఈనెల 24 న బుధవారం ఉదయం:7.00 గంటలకు మెట్ పల్లి బస్ స్టేషన్ నుండి బయలు దేరి,పైన పేర్కొన్న దర్శనాలు చేయించబడునని.. అనంతరం 25న రాత్రికి బస్ మెట్ పల్లి చేరుకుంటుందని అన్నారు. ఇందుకుగాను ఛార్జీ ఒక్కరికి రూ..2100గా నిర్ణయించడమైనదని,ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని,ఇతర వివరాలు తెలుసుకోవడానికి మా ఫోన్ నెంబర్9959225927లో సంప్రదించాలని కోరారు.అలాగేఇట్టి స్పెషల్ బస్ కు పైన పేర్కొన్న ఫోన్ నెంబర్స్ సంప్రదించి టికెట్ రిజర్వు చేసుకోవాలని డిపో మేనేజర్ తెలియచేశారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు తల్లి తానిపర్తి ప్రేమల అనారోగ్యంతో మరణించగా హైదరాబాదులోని వారి నివాసంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వారిని కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అనారోగ్య బాధితునికి ఎయిర్ బెడ్ అందజేత

రూ. 5వేలఆర్థిక సహాయం

**గోదావరిఖని,ప్రభాతవార్త:** గోదావరిఖని గంగానగర్‌కు చెందిన లారీ



డ్రైవర్‌గా పని చేస్తున్న సతీష్ గత ఐదు సంవత్సరాల క్రితం లారీ యాక్సిడెంట్‌లో నడుము కింద భాగం చచ్చుబడి పోయింది. దీంతో అతడు మంచానికే పరిమితం అయ్యాడు.ఎక్కువ కాలం నేలపై పడుకొని ఉండే సరికి నడుముకు ఇన్ఫెక్షన్‌తో చర్మాన్ని నడుము కింది భా గంలో తీసివేశారు.దీంతో శారీరీక, మానసిక వేదనకు గురవుతున్న అతని ధీన స్థితిని తెలుసుకొని నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్ ఎయిర్ బెడ్‌తోపాటు రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నీడ సభ్యులు బెండె నాగభూషణం గౌడ్, రావుల శ్రీనివాస్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బిసి ల సత్తా చాటాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



రాబోయే ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,రాష్ట్ర నాయకుడు అంబర్ పేట శంకర్ తెలిపారు.మండలములోని పెద్దలింగాపూర్ లో ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆదివారం వారు పాల్గొన్నారు. గ్రామములో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే, పండుగ సాయన్న విగ్రహాలను ఆవిష్కరించారు.బీసీలు ఐక్యంగా ఉంటే ఏదైనా సాధ్యమే అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వేణు,ఎలవేణి రమేష్, మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్, కొమ్ము రమేష్, స్వప్న కరుణాకర్,అనిల్ పాల్గొన్నారు.

## దసరా కానుకగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణి చేయాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



ఇల్లంతకుంట గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన 40 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణి చేయాలనీ ఎం ఆర్ పి ఎస్ జిల్లా కొ కన్వీనర్ రాకేష్ కోరారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ నిర్మాణం చేసి 4 సంవత్సరాలు గడుస్తున్న కేటాయించకపోవడం శోచనీయమన్నారు.దసరా కానుకగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణి చేసి లబ్ధిదారులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల యువజన సంఘాల జె ఏ సి అధ్యక్షులు మామిడి విజయ్,బహుజన ఉద్యమ కారులు ఏనుగుల లింగన్న,దాసరి రవి తదితరులు పాల్గొన్నారు..

## వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త





:రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిపారు. ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా తిరొక్క పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను ప్రతిష్టించారు. అనంతరం ఇంటి ముందట బతుకమ్మ ఆట ఆడుకున్నారు . పట్టణంలోని ఆర్యవైశ్య భవన్, పెద్ద బజార్ హనుమాన్ టెంపుల్, గీతా నగర్, విద్యానగర్, పద్మా నగర్ , బి వై నగర్, వెంకటేశ్వర ఆలయం పలుకూడాలలో బతుకమ్మ ఆటలు నిర్వహించి అనంతరం బతుకమ్మ ఘాటు వద్ద నిమజ్జనం చేశారు.

## క్రికెట్ విజేతులకు బహుమతుల ప్రధానం


గంభీరావుపేట: ప్రభాతవార్త:



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గంభీరావుపేట మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. క్రికెట్ పోటీలలో విన్నర్ గా నిలిచిన కాంత్, రన్నర్ గా నిలిచిన సాయి లకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ౣ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. విజేతల బహుమతుల స్పాన్సర్ గా చాయ్ ధునియా ఫ్రాంచెస్ మేనేజర్ బండ సుదర్శన్ వ్యవహరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ లతోపాటు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## పండుగ ఏర్పాట్లు చేయడములో ప్రభుత్వం విఫలం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



బతుకమ్మ పండుగ ఏర్పాట్లు చేయడములో ప్రభుత్వం విఫలమయిందని జడ్పీ వైస్ చైర్మన్ వేణు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రములో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ మహిళలకు ఇష్టమైన పండుగను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని విమర్శించారు.అంతే కాకుండా గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బందికి ఇప్పటికి వేతనాలు చెల్లించలేదని పేర్కొన్నారు.ఇప్పటికైనా పండుగ ఏర్పాట్లు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సావనపల్లి వనజ అనిల్ కుమార్,మీసర్నగడ్ల అనిల్ కుమార్,ఇల్లంతకుంట పట్టణ అధ్యక్షులు కూనబోయిన రఘు,పెద్దలింగపూర్ మాజీ ఉపసర్పంచ్ కుమార్,భాగయ్య,కేశవేణి శ్రీనివాస్,బర్ల రమేష్,గుంటి మధు పాల్గొన్నారు

## మండలములో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



ఇల్లంతకుంట,ప్రభాతవార్త

:ఇల్లంతకుంట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మహిళలు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిపారు.ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా తిరొక్క పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను ప్రతిష్టించారు.గ్రామ కూడళ్లలో మహిళలు బతుకమ్మ ఆట ఆడుకున్నారు.అనంతరం బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేశారు. అత్యంత ఇష్టమైన పండుగ బతుకమ్మ అని మహిళలు తెలిపారు.

## పవర్ జనరేషన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 21

సోలార్ పవర్ జనరేషన్ లో విద్యుత్ లైన్ల ఏర్పాటు విషయంలో ఎదుర్కొంటున్న సమస్య లకు పరిష్కారం చూపే విధంగా జిల్లా ఎస్సీ మరియు డిస్కాంట్ దృష్టికి తీసుకువెళ్లాలని అసోసియేషన్ మహాసభలో తీర్మానం చేశారు. ఆదివారం సోలార్ పవర్ జనరేషన్ సమావేశము నిర్వహించి ఎస్పీజీ సభ్యులు ఎదకోమటి రెడ్డి పృద్వీధర రెడ్డిని ఎన్నుకున్నారు.వీరిద్దరిని రాష్ట్ర స్థాయి ప్రతి నిధులుగా పంప టానికి నిర్ణయించారు.రేగట్టె వెంకట గోపాల్ రెడ్డి, కోమటి రెడ్డి పృద్వీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. .




## భక్తి శ్రద్ధలతో పితృ (పెద్దల) అమావాస్య



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలో ప్రజలు ఆదివారం పెద్దల అమావాస్యను భక్తిశ్రద్ధలతో జరుపుకు న్నారు. ప్రతి సంవత్సరం భాద్రపద అమావాస్య రోజున పితృదేవతలకు బియ్యం ఇచ్చుకోవడం ఆన వాయితీ. పెద్దల పేరున బియ్యం, కూరగాయ లు ఇచ్చేందుకు వచ్చిన వారితో పట్టణంలోని పెద్దబజార్ , గీతానగర్ లలోని అయ్యవార్లు, బ్రాహ్మణులు, జంగమయ్యల ఇంటి వద్ద బారులు తీరారు. ఆదివారం వచ్చిన పితృ అమావాస్య చాలా పవిత్రంగా భావించి పెద్ద ఎత్తున ఉదయం నుండి సాయంత్రం వరకు బారులు తీరారు .

## కంటి చూపు సక్రమంగా ఉన్నప్పుడే ప్రపంచాన్ని చూడగలుగుతాం

..ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



ి కంటి చూపు సక్రమంగా ఉన్నప్పుడే ప్రపంచాన్ని చూడగలుగుతామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం 9వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు, కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అందరికీ కంటి చూపు సక్రమంగా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కంటి లోపం ఉన్న ప్రజలు కంటి వైద్య పరీక్షలు చేయించుకుంటున్న తీరును పరిశీలించారు..వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వారిలో ఎంత మంది ఆపరేషన్ లకు ఎంపిక అవుతున్నారని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు..వైద్య పరీక్షలు చేయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కల్పించి స్వయంగా భోజనం వడ్డించారు.అక్కడే అందరితో కలిసి భోజనం చేశారు..ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు భారీ స్పందన వస్తోంది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, ఎండి హన్ను, బత్తుల విప్లవకుమార్, మొగుదాల రమేష్ గౌడ్, కొయ్యడ సైదులు గౌడ్, బొడిగే బాలకృష్ణ, సందగళ్ళ సతీష్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, ఊడుగు రమేష్ గౌడ్, బోయ దేవేందర్, సుర్వి నర్సింహ, ఉప్పు భద్రయ్య, బాబా షరీఫ్, బద్దం కొండల్ రెడ్డి, కంచరకుంట్ల రామ్ రెడ్డి, కాంసెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి చిహ్నం బతుకమ్మ

## ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ చిహ్నంగా నిలుస్తుందని ప్రముఖ దంత వైద్యురాలు సిహెచ్. సృజన అన్నారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని గ్రావిటి హై స్కూల్లో వైద్యులు, మహిళలు ఆదివారం తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించే ఈ పూల పండుగలో వైద్యులు, మహిళలు ఉత్సాహంగా ఆడి, పాడి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సృజన మాట్లాడుతూ ప్రకృతి ఆరాధించే ఈ బతుకమ్మలో ఒక్కొక్క పువ్వు పేర్చి ఎలా కలుపుతామో మహిళలందరు అలానే కలిసి ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. బతుకమ్మ పండుగ స్త్రీల ఆరాధన పండుగగా, ప్రకృతి సంపదను కాపాడే పండుగగా, తెలంగాణ సాంస్కృతిక చిహ్నంగా నిలుస్తుందన్నారు. వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఒక చోట ఉంచి వాటి చుట్టు వలయాకారంలో తిరిగి ఆడుతూ సాంప్రదాయాన్ని



ప్రతిబింబించారు. అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రావిటి స్కూల్ కరస్పాండెంట్ సంధ్య, వైద్యురాళ్లు స్వాతి, మమత, రమ్యకృష్ణ, కావ్య, దీక్షిత, వర్ష రావు, ఎడమల లీనారెడ్డి, రజనీ, జ్యోతి, మోనిక, నీలిమా, శాంతి, సంజన, వనిత, లావణ్య, అలేఖ్య, రవళి, లహరిక తదితరులు పాల్గొన్నారు.

## అక్షర ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**బీర్ పూర్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని అక్షర ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పెద్దల అమావాస్యతో ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు మహిళలు, చిన్న పిల్లలు ఒక చోట బతుకమ్మలు పెట్టి వాటి చుట్టు వాలయాకరంగా పాటలు పాడుకుంటూ తిరిగి నిమజ్జనం చేస్తారు. చివరి రోజు సద్దుల బతుకమ్మగా ఆడుతారు. అయితే సోమవారం నుండి స్కూల్లకు పండుగ సెలవులు ఉండడంతో అక్షర యాజమాన్యం, పాఠశాల కరస్పాండెంట్ మారుతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు కలిసి పెద్దగా తయారు చేసిన బతుకమ్మను పేర్చి ముందస్తు సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయురాళ్లు వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా పేర్చి పాటలు పాడుతూ వేడుక జరుపుకున్నారు. డీజే పాటల నడుమ కోలాటలు ఆడుతూ సంబరంగా జరుపుకున్నారు. తదనంతరం బతుకమ్మను నిమజ్జనం చేశారు. బతుకమ్మ పండుగ ఉత్సవాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ పండుగ పూల పండుగ వివిధ పూలను పూజించే విధానం గురించి బతుకమ్మ గొప్పతనం గురించి వివరించి తెలియజేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు మూలాలను మర్చిపోవద్దని పువ్వులను పూజించే తెలంగాణ సంస్కృతి చాలా గొప్పదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారుతి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

### జగిత్యాల డి. ఎఫ్. వో రవి ప్రసాద్



**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మొక్కలను నాటడమే కాకుండా కన్న తల్లిలా కాపాడుకోవాలని జగిత్యాల జిల్లా అటవీ శాఖ అధికారి రవి ప్రసాద్ అన్నారు. కల్లెడ జిల్లా పరిషత్ హైస్కూల్లో కేంద్ర ప్రభుత్వ పథకం ఏక్ పేడ్ అప్నే మాకే నాంపే లో భాగంగా వంద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికియ్ ముఖ్య అతిధిగా హాజరైన డి. ఎఫ్. వో మాట్లాడారు. పర్యావరణ అసమతుల్యతతో మానవాలికి ముప్పు తొలిగిపోలేదన్నారు. ఓజోన్ పొర పై కార్బన్ మోనాకసైడ్ ప్రభావం ఇంకా పడుతూనే ఉందని పర్యావరణ పరిరక్షణ తమందరి బాధ్యత గా భావించి విరివిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాలని కోరారు కేంద్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ లో భాగంగా అప్నే మాకే నాంపే ఏక్ పేడ్ అనే అద్భుత పథకాన్ని తెచ్చిందని తల్లిని ఎంతగా ప్రేమిస్తామో అదే తరహాలో నాటిన మొక్కను ప్రేమిస్తూ పెంచి పెద్దగా చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో ఎంపివో స్పెషల్ ఆఫీసర్ రవిబాబు ఆ పాఠశాల హెచ్. ఎం. స్వరూపారాణి ఉపాధ్యాయులు రమేష్ తోపాటు పలువురు టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా నాయకురాలు భానుప్రియ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా బిజెపి చేపట్టిన సేవాపక్షం2025 లో భాగంగా తెలంగాణ బిజెపి మహిళా మోర్చా నాయకురాలు, సేవా పక్వాడా జగిత్యాల పట్టణ ఇంచార్జి పిండేరు భానుప్రియ ఆధ్వర్యంలో స్థానిక నారాయణ స్కూల్ లో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు చిత్రలేఖన పోటీల్లో పాల్గొని దేశంపై తమ ప్రేమను, దేశభక్తిని చాటుకున్నారు. నారాయణ స్కూల్ విద్యార్థిని లింగ హర్షిని గీసిన నరేంద్ర మోడీ చిత్రపటం ఆకర్షణీయంగా నిలిచింది. బిజెపి నాయకులు హర్షినికి మొదటి బహుమతి ప్రకటించడంతో పాటు స్కూల్ యాజమాన్యాన్ని, విద్యార్థిని లింగ హర్షిని, ఆమె తల్లిదండ్రులను అభినందించారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బిజెపి నాయకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాపక్షం జిల్లా కన్వీనర్ రాగిళ్ల సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జ్ సురేష్, బిజెపి జిల్లా కార్యదర్శి సాంబరి కళావతి, జిల్లా కోశాధికారి దశరథ రెడ్డి, పట్టణ నాయకులు భానుప్రియ, మధురిమ, రాజేందర్, రాజన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## జీవన్ రెడ్డికి వీరాపూర్ గ్రామ మహిళలు తంగేడు పూల బతుకమ్మతో స్వాగతం

**రాయికల్ ప్రభాతవార్త:**



రాయికల్ మండలంలోని వీరపూర్ గ్రామంలో పర్యటించారు. జీవన్ రెడ్డి గారుజీవన్ రెడ్డికి బతుకమ్మతో ఘన స్వాగతం పలికారు మహిళలుగ్రామంలో నీటి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అధికారులకు పోన్ లో నీటి సమస్యను వివరించారు. వెంటనే నీటి సమస్య పరిష్కరింపబడేలా చర్యలు తీసుకుంటనాని తెలిపారు. బోర్ నీటిపంపు ఫ్లషింగ్ చేయాలని త్రాగునీటి సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయంలో ఎల్లమ్మ తల్లిని దేవాలయంలో ప్రహరి గోడ అనుకోని ఉన్న నీటి పైపు లైన్ ఉండడంతో ప్రహారి గోడ కూలిపోడంతో అధికారులతో మాట్లాడి పైపు లైన్ డైవర్ట్ చేయాలని సూచించారు. వీరపూర్ గ్రామంలో ఇరు వైపులా ఇటీవల వరద తీవ్రతకు డ్యామేజ్ అయిన రోడ్లను కల్వర్టులను పరిశీలించి అధికారులతో మాట్లాడి మరమ్మతులు వెంటనే చేయించాలని సూచించారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో అమవాస్య పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక పల్లకి సేవ

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**




భాద్రపద మాసం శుక్ల పక్షం అమావాస్య పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఆదివారం సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయి విశ్వాసం ఉంది. అష్టమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఈట్టి కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, భారతాలరాజసాగర్, కోటగిరి శ్రీనివాస్, రాజేష్, సత్యనా రాయణ మాధవి, సత్య నారయణ, సురేష్, సుజాత, చైతన్య, భవాని, నిర్మల, అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధుయాష్కిగౌడ్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

స్వల్ప అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్‌ని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ బంజారాహిల్స్‌లోని వారి నివాసంలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



# చిమ్మటి చీకట్లో సదాశివపల్లె వెలుగని వీధి దీపాలు

## ప్రజల సమస్యలను పట్టించుకుని అధికారులు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

కరీంనగర్ పట్టణ 7వ డివిజన్ పరిధి సదాశివపల్లి గ్రామంలో వీధి దీపాలు వెలుగక, చిమ్మటి చీకట్లో ప్రజలు బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్న, ప్రజా సమస్యలను అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదాశివపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూని హాల్ వద్ద గత సంవత్సరం నుండి వీధిలైట్లు, బతుకమ్మ ఆడుకునే స్థలం వద్ద హైమస్ లైట్ వెలగడం లేదని పలుమార్లు సంబంధిత అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. సదాశివ పల్లి గ్రామంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేసి వాటికి విద్యుత్ దీపాలు అమర్చడం అధికారులు మర్చిపోయారని తెలిపారు. వర్షాకాలం లో గ్రామంలో వీది దీపాలు లేక చీకట్లో బయటకు వెళ్లాలంటే ఎక్కడ పాములు,తేళ్లు విషపురుగులు కాటు వేస్తాయేమోనని భయాందోళనకు ప్రజలకు గురవుతున్నారు. గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద విద్యుత్ దీపాలు వెలు గక చీకట్లో పల్లె అంధకారంగా మారింది. కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారి నుండి సదాశి పల్లి కి వెళ్లే రహదారికి ఇరువైపులా విద్యుత్ దీపాలు సరిగా వెలుగక రాత్రి వేళలో రహదారి వెంట వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. కరీంనగర్ పట్టణానికి అతి సమీపంలో ఉన్న సదశి పల్లె గ్రామ ప్రజల పరిస్థితిపై అధికారులు ఇప్పటికైనా స్పందించి విద్యుత్ విధి దీపాలు వెలిగేలా తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



### వీధి దీపాలను వేయించండి సారు

**-నాగేల్లి లక్ష్మణ్ (సదాశివపల్లి)**



సదాశివపల్లి గ్రామంలోని దళిత కాలనీ, గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద, రహదారులకు ఇరువైపులా వీధి దీపాలు రాత్రి వేళలో వెలగక చీకట్లోనే ఉంటున్నామని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# రామ్ లీలా ఉత్సవాలు జయప్రదం చేయండి

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

దసరా ఉత్సవాల్లో భాగంగా చింతకుంటలోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద మొట్టమొదటిసారి రామ్ లీలా ఉత్సవాలను 2అక్టోబర్ న మంజునాథ యూత్ ఫ్రెండ్స్ గుర్రాల జయప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ లను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించనుకునే పండుగ దసరా పండుగ అని తెలిపారు. చింతకుంట గ్రామంలో మొదటిసారి రామ్ లీలా ఉత్సవాల నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ కొత్తపల్లి మండల వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్ బిఆర్ఎస్ నాయకులు,తదితరులు ,పాల్గొన్నారు.



## మండల వ్యాప్తంగా ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**



ఆడబిడ్డల ఆత్మీయ పూల పండుగ ఎంగిలి పూల బతుకమ్మ పండుగ. ఒక్కేసి పువ్వేసి చందమామ. ఒక్క జాములాయే చందమామ అంటూ మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు తిమ్మాపూర్ మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆడపడుచులు ఉపవాసం ఉండి రంగు రంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం మండలం లోని అన్ని గ్రామాల్లో కూడళ్ళ వద్ద, ఆలయాల వద్ద బతుకమ్మలను పెట్టి ఆడగా వీధుల్లన్ని మార్మోగాయి.అనంతరం నిమజ్జనం చేసి సత్తుపిండి వాయినాలు పంచుకున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన సుడా చైర్మన్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొందిన నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ ఆపద్బంధుగా ఉపయోగపడుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సుడా చైర్మన్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ పలు సమస్యల పరిష్కారానికి వేదిక అయ్యిందన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ తో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి లబ్ది దారులు కార్యాలయానికి వస్తున్నారని అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నామని అన్నారు. 38 మందికి దాదాపు 15 లక్షల రూపాయల విలువైన చెక్కులు అందజేశారు.

## మండలంలో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం లోని పదిహేడు గ్రామాల్లో ఆదివారం పవిత్రమైన మహాలయ అమావాస్య రోజును పురస్కరించుకొని తీరొక్క పూలను సేకరించి, బతుకమ్మ గా పేర్చి ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు మొదటి రోజు ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఎనమిది రోజుల పాటు సాగే ఈ చిన్న బతుకమ్మ పండుగ ప్రాముఖ్యత పూలను పూజించి, ప్రకృతి ని ఆరాధించే వేడుకగా, తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకగా తెలంగాణ ఆడపడుచులందరూ ఆడి పాడుకున్నారు. పితృ దేవతలకు ఎంతో పవిత్రమైన ఈ రోజున వారికి సమర్పించే పూజలన్నీ ప్రసాదాలుగా భావింప బడి పెతరమాసగా పిలుస్తారు. ఈ సందర్భంగా చిన్న, పెద్ద అందరూ డీజే పాటలతో పాడుకున్నారు.



# కరీంనగర్ వార్త

## ఆలయ కమిటీ నూతన చైర్మన్ కొలిపాక వేణు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నూతన కమిటీ చైర్మన్ గా కొలిపాక వేణును కమిటీ సభ్యులందరు ఆదివారం రోజున జరిగిన సమావేశం లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి గా కాసాని సతీష్, కోశాధికారిగా అరిగెల రమేష్, కమిటీ సభ్యులుగా మామిడి అంజయ్య, పరకాల కొండయ్య, చాడ అనిల్ రెడ్డి, తాటికొండ సందీప్ రెడ్డి, పంకెర్ల రాజు, అన్న సదానందం,తంగళ్ళపల్లి అంజయ్య, బోయిని సంజీవ్,గాదపాక రవీందర్ బిల్లా తిరుపతిరెడ్డి, ఆల్లెపు సంపత్, నెల్లి శంకర్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ చైర్మన్ కొలిపాక వేణు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో చైర్మన్ గా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు, గ్రామ పెద్దలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ఆలయం కమిటీ సభ్యుల అందరి సమష్టి కృషితో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు సలహాలు సూచనలతో, ఆలయ గుడి నిర్మాణం కోసం, మౌలిక సదుపాయాల కోసం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి

### అధ్యక్షులు వంగర మల్లేశం

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



చిగురుమామిడి మండలం లో పద్మశాలి కుల బాంధవులు, పెద్దలు ఆయా గ్రామాల అధ్యక్షులు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రం లో ఆదివారం రోజున జరుపుకొని నివాళ్ళు అర్పించారు. ఆయన యొక్క ఆశయాలను నెరవేర్చాలని మండల అధ్యక్షులు వంగర మల్లేశం గారు అన్నారు. పద్మశాలీలు అందరూ ఐక్యంగా ఉండిమన యొక్క హక్కుల కొరకు పోరాడాలని, బాపూజీ బడుగు బలహీన వర్గాల కొరకు పోరాటం చేశారని అన్నారు. అలాగే మండల కార్యదర్శి బాపూజీ గారి యొక్క సేవలను కొనియాడుతూ ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ బాపూజీ గారికి ఘనంగా నివాళి అర్పించారు ఈ యొక్క కార్యక్రమంలో మండలంలోని కోశాధికారి ఎన్నం వెంకటేశం, వివిధ గ్రామాల పద్మశాలి సంఘ అధ్యక్షులు బైరి శ్రీనివాస్, అంబటి బిక్షపతి, దాసరి రవీందర్, మోర పద్మనాభం, అలాగే పద్మశాలి కుల బాంధవులు వేముల ప్రకాష్, మల్లేశం, బొల్లబత్తిని రాజు, దాసరి సదానందం, వంగ కనకయ్య, కూరపాడు కిషోర్, దిలీపు, ఆడెపు కనకయ్య తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి చిగురుమామిడి బస్టాండ్ ఆవరణలో నివాళి అర్పించడం జరిగింది.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఆదివారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. పితృ అమా వాస్య పురస్కరించుకొని మొదటి రోజు బతుకమ్మ వేడుకలు మండల పరిధిలోని పలు గ్రామాలలో కోల హాలంగా జరిగింది. తీరొక్క పువ్వుతో బతుకమ్మని పేర్చి పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మ పాటలతో బతుకమ్మ ఆడారు. అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మను సాగనంపారు. పలు గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు.



# కమలాపూర్ సిఐ ఔదార్యం....

## -- కమలమ్మ కుటుంబానికి సహాయం

## -- సిఐ హరికృష్ణ మానవతా చర్యకు ప్రజల ప్రశంసలు

కమలాపూర్, ప్రభాత వార్త:

నేటి సమాజంలో ఏ అధికారైన వచ్చామా....పని చూసుకున్నామా.... వెళ్ళామా.... అనే చందంగా తయారైన పరిస్థితుల్లో చిన్నప్పటినుండి కష్టపడి చదివి పోటీ పరీక్షలు రాసి ప్రజలకు సేవ చేయాలని, వృత్తే దైవంగా భావించి, సేవ చేసే ప్రజలే దేవుళ్ళుగా భావించి కొంత మంది అధికారులు తమ విధుల్లో మానవత్వాన్ని చాటుతూ..... మనిషికి మనిషి సహాయం అందించుకోవాలని పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. కమలాపూర్ మండలం దేశరాజు పల్లి గ్రామం పిట్టలపల్లిలో మానవీయ కోణం చోటుచేసుకుంది. ఆ గ్రామానికి వెళ్లాలంటే రోడ్డు లేదు... విద్యుత్ లేదు... మూడు కిలోమీటర్లు బురదమయమై, వాగులో నుండి వెళ్లి అక్కడి ప్రజలను చూడాల్సిన పరిస్థితి. ఇలాంటి పరిస్థితుల్లోనే చెల్లించి పోయిన కమలాపూర్ సిఐ హరికృష్ణ మానవత్వాన్ని చాటారు. పిట్టల పల్లి గ్రామానికి చెందిన లావుడ్య కమలమ్మ పాము కాటుకు గురై ప్రాణాలు విడిచింది. ముగ్గురి పిల్లల తల్లయిన కమలమ్మ మృతదేహాన్ని చూసి గ్రామస్తులు దుఃఖమయమైపోయారు. విషయాన్ని తెలుసుకున్న కమలాపూర్ సిఐ ఈ. హరికృష్ణ ఉప్పల్ గ్రామస్తులతో చర్చించి యువకుల సహకారంతో గ్రామంలోకి వెళ్లి కమలమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఔదార్యం చాటారు. కమలాపూర్ మండలంలో పాము కాటు కారణంగా దేశపల్లి గ్రామం పిట్టలపల్ల కి చెందిన లావుడ్య కమలమ్మ మరణించింది. ఆమెకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. కమలమ్మ కుటుంబానికి సహాయం అందించి అయితే పిట్టలపల్లి గ్రామానికి వెళ్లడానికి ఒక ప్రాథమిక రహదారి కూడా లేదు. ఇది పిట్టలపల్లి నివాస్తులకు తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తున్నది. సిఐ హరికృష్ణ ఉప్పల్ నుండి ట్రాక్టర్ ద్వారా మూడు కిలోమీటర్ల దూరం ప్రయాణించి పిట్టలపల్లి గ్రామానికి చేరుకున్నాడు. అతనితో ఉప్పల్ యువత కలిసి వచ్చింది. సిఐ హరికృష్ణ కమలమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం, బియ్యం అందజేసి చేయూతనిచ్చాడు. ఈ సందర్భంగా సిఐ హరికృష్ణ మరణించిన కుటుంబ సభ్యులకు నైతిక సహాయాన్ని అందించాడు. పిట్టలపల్లి కి సరైన సౌకర్యాలు లేకపోవడం గురించి స్థానికులు సిఐకి ఫిర్యాదు చేశారు. రోజువారి అవసరాల కోసం సమీప గ్రామానికి చేరుకోవడానికి తమకు రహదారి లేదని పేర్కొన్నారు. వర్షం వస్తే చాలు అనేక బురదమయంలో సమీప గ్రామానికి పోవలసి వస్తుందని అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు పాఠశాలలకు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున పిల్లలు చదువులకు దూరం అవుతున్నారన్నారు. వారు తగిన సౌకర్యాలను అభ్యర్థించారు. సిఐ హరికృష్ణ వారి మనోవేదనలను నిశితంగా విని అక్కడి పరిస్థితుల చూసి వారు పడే ఆవేదన విని సిఐ చలించిపోయాడు. అతడు వారి సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని, వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని సిఐ హరికృష్ణ పిట్టలపల్లి వారికి హామీ ఇచ్చాడు.







# భక్తిశ్రద్ధలతో బతుకమ్మ వేడుకలు ప్రారంభం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ పల్లెల్లో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో, సంతోషాలతో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే బతుకమ్మ పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బతుకమ్మ పండుగ మొదటి రోజున ఎంగిలిపూల బతుకమ్మగా జరుపుకోవడం అనావాయితీ. ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో మహిళలు సాయంత్రం బతుకమ్మలను తలపై పెట్టుకుని పట్టణంలోని శివాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ బతుకమ్మల చుట్టూ బతుకమ్మ.... బతుకమ్మ.... ఉయ్యాలో.... బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ లయబద్ధంగా చేతులతో కొడుతూ పాటలు పాడుతూ ఆడుకున్నారు. అనంతరం గౌరమ్మ తల్లిని తమ కుటుంబాన్ని, మాంగల్యాన్ని చల్లగా చూడాలని దుర్గాదేవిని వేడుకున్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య బతుకమ్మల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో 30 ప్రాంతాల వద్ద మహిళలు బతుకమ్మలు ఆడుకోవడానికి తగిన ఏర్పాట్లను చేశారు. శివాలయం వద్ద రంగురంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. విద్యానగర్ లో, సిద్ధార్థ నగర్ లో బతుకమ్మల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ ఆధ్వర్యంలో జరిపారు.





హుజూరాబాద్ వార్త

## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:

ఒక్కేసి పువ్వేసి చందమామ.... ఒక్క జాములాయే చందమామ.... అంటూ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు కమలాపూర్ మండల వ్యాప్తంగా ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఊరువాడ ఉయ్యాల పాటలు మార్మోగాయి. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ





వేడుకల్లో ఆడపడుచులు ఉపవాసం ఉండి, తిరొక్క రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చిన్న పెద్ద సంతోషంగా ఆడి పాడారు. బతుకమ్మ పండుగ అంటే మహిళలందరూ సంతోషంగా, ప్రతికతో మమేకమై నిర్వహించుకునే అద్భుతమైన పండుగ బతుకమ్మ పండుగ. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే పువ్వులను పూజించే ఆచారాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగను చేస్తారు. హిందూ పంచాంగం ప్రకారం ప్రతి సంవత్సరం అశ్వీయుజ మాసంలో శుద్ధ పాడ్యమికి ముందు వచ్చే అమావాస్య తిథి నుంచి ఎంగిలి పూల బతుకమ్మ పండుగ ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. పంట పొలాల నుంచి గునుగు పువ్వు, తంగేడు పువ్వు ఇలా రకరకాల రంగు రంగుల పువ్వులతో బతుకమ్మను పేరుస్తారు. గ్రామంలోని భూ లక్ష్మి వద్ద, చెరువు కట్ట వద్ద, శివాలయం ఆవరణలో మహిళలు బతుకమ్మలను ఒక దగ్గర పెట్టి మహిళలు బతుకమ్మ పాటలకు లయబద్ధమైన తాళం వేస్తూ మహిళలు ఆడి పాడారు.

## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో ఆదివారం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లోని ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆటపాటలతో గ్రామ ప్రజలు ముగ్ధులయ్యారు.



# ఘనంగా దసరా సంబురాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు

**-సింగరేణి ఆర్జీ I జీఎం డి.లలిత్ కుమార్**

**-జవహార్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ఏర్పాట్ల పరిశీలన**

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి, రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో దసరా సంబురాలను అంబరాన్నంటేలా నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధం ఏర్పాట్లు చేస్తున్నట్లు సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ డి.లలిత్ కుమార్ తెలిపారు. ఆదివారం గోదావరిఖనిలోని సింగరేణి స్టేడియంలో ఏర్పాట్లను సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్, గోదావరిఖని ఎసిపి మడత రమేష్, సినిమా యాక్టర్ శివారెడ్డిలు పరిశీలించారు. దసరా ఏర్పాట్లుకు సంబంధించి ఏర్పాట్లపై ఈ సందర్భంగా వారు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రాసేనా రెడ్డి, డిజిఎం సివిల్ వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, దీటి బాలరాజు, పొలసాని శ్రీనివాస్, పెద్దెల్లి ప్రకాష్,



లింగస్వామి, ముస్తాఫా, గట్ల రమేష్, సన్నీ, అల్లి శంకర్, సాయి, విజయ్, సింగరేణి అధికారులు డిజిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్, రాంమోహన్, పర్సనల్ అధికారులు వేణు, హనుమంత రావు, శ్రావణ్ కుమార్, సెక్యూరిటి అధికారి వీరారెడ్డి తదితరులున్నారు.

# పంచాయతీ కార్మికులకు తక్షణం బకాయిలు చెల్లించాలి

యూనియన్ జిల్లా అధ్యక్షుడు ముత్యం రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పంచాయతీ కార్మికులకు తక్షణం బకాయిలు చెల్లించాలని సిఐటియు అనుబంధ తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎర్రవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కమిటీ సమావేశం సిఐటియు కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా 4వ మహాసభలు ధర్మారం మండల కేంద్రంలో ఈ నెల 24 ఆకుల రాజయ్య ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయితీ సమస్యలు అధిగమించడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు జిల్లాలోని అన్ని గ్రామాలలో పనిచేస్తున్న గ్రామ పంచాయితీ ఉద్యోగ, కార్మికులు, మండల కమిటీల నాయకులు, కార్యకర్తలు 14 మండలాల నుండి 500 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. మహాసభల జయప్రదానికి రాబోయే మూడు సంవత్సరాల కార్మికవర్గ పోరాటాలకు మద్దతుగా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రజలకు అతి ముఖ్యమైన దసర పండుగ ఉత్సవాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పండుగ రోజున గ్రామ పంచాయితీ సిబ్బందిని పస్తులుంచకుండా గత 3 నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం పంచాయతీ సిబ్బంది వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ పని విధానం వలన ప్రమాదాలు జరిగి మరణిస్తున్న కార్మికులకు రూ.20 లక్షల నష్టపరిహారం ప్రకటించాలని, జీఓ నెం. 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని అన్నారు. ఈనెల 21 లోగా గత 3 నెలల బకాయి వేతనాలకు బడ్జెట్ విడుదల చేయాలని, లేని ఎడల 24 నుంచి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఖాజా, జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల లచ్చయ్య, అశోక్,జిల్లా కమిటీ సభ్యులు రామచందర్, శారద, ముస్తాఫా, వేల్పుల భాస్కర్, గంగాధర్, రవికుమార్ తదితరులున్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ తొలితరం ఉద్యమ నేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జూలపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అనిల్ మాట్లాడుతూ పద్మశాలీ ముద్దుబిడ్డ బాపూజీ దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించాడని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జీవితాన్ని త్యాగం చేశాడని గుర్తు చేశారు. మలిదశ ఉద్యమానికి ఊపిరి అందించిన మహనీయుడని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని వదులుకున్న బాపూజీ అన్ని సామాజిక వర్గాలకు ఆదర్శనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి మాజీ చైర్మన్



ఏదుల్ల కనకయ్య, రజక సంఘం అధ్యక్షులు నగునూరి నారాయణ, మాజీ వార్డు సభ్యులు గంగిపల్లి శ్రీనివాస్, పద్మశాలి సంఘం మండల ఉపాధ్యక్షులు ఉప్పుల తిరుపతి, యువత విభాగం గ్రామ అధ్యక్షులు కొండ రవీందర్, నాయకులు అందె మల్లేశం, వెంగళ వెంకటేశం, గంగిపెల్లి సాగర్, దారవేణి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు చేస్తే సహించం

**-మార్కెట్ చైర్మన్ రామిరెడ్డి తిరుపతిరెడ్డి**

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీపై స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని మండల మార్కెట్ చైర్మన్ రామిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు ఆదివారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..గత పది సంవత్సరాల్లో ప్రజా ప్రతినిధులుగా మీరు మండలానికి ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలిరాజకీయంలో ఉండి అవగాహన లేని మాటలు మాట్లాడడం సరికాదుమల్యాల పోచంపల్లి నక్కల వాగు వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే విజయ రమణారావు 46 లక్షల నిధులు మంజూరు చేశారు46 లక్షలు నిధులు సరిపోవని మల్యాల గ్రామస్తులు నాయకులు ఎమ్మెల్యే తెలుపగా మరిన్ని నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పాలనలో 10 సంవత్సరాల్లో మండలానికి ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మండలానికి వంద కోట్లకు పైగా నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశారుబిఆర్ఎస్ పాలనలో 10 సంవత్సరాల్లో మీరు చేసిన అభివృద్ధి ఏంటో అంబేద్కర్ బొమ్మ దగ్గరకు వచ్చి చెప్పాలన్నారు. 20 నెలల్లో మేము చేసిన అభివృద్ధి ఏంటో అంబేద్కర్ బొమ్మ దగ్గరకు వచ్చి చెబుదామన్నారు.. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గజనవేన సదయ్య మాజీ జెడ్పిటిసి లంక సదయ్య వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు యూత్ మండల అధ్యక్షులు శివరామకృష్ణ మాజీ సర్పంచ్లు పోన్నమనేని దేవేందర్ రావు మాదాసి సతీష్ ఉన్నారు.



# పెద్దపల్లి వార్త

## ఈ నెల 23న లేబర్ అధికారుల కార్యాలయాల ముందు ధర్నా

జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కమిటీ

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 23న లేబర్ అధికారుల కార్యాలయాల ముందు ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు అనుబంధ పెద్దపల్లి జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరు రాములు పిలుపునిచ్చారు. గోదావరిఖనిలోని శ్రామిక భవన్‌లో జిల్లా అధ్యక్షులు తుంగపిండి మల్లేష్ అధ్యక్షతన యూనియన్ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు అనేక సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం జయప్రదానికి జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు కార్మిక అధికారుల కార్యాలయాల ముందు, జిల్లా కలెక్టరేట్‌ల ముందు జరిగే ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుంగపిండి మల్లేష్, వేల్పుల కుమారస్వామి, నాయకులు ఎస్.రవీందర్, గుండు కనకయ్య, సారిగొమ్ముల మధు, పి.అంజయ్య, సత్యం, విజయలక్ష్మి, శంకర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను ఓదెల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుడు మాజీ మంత్రివర్యులు తెలంగాణ బాపూజీ చేనేత పద్మశాలి సమాజానికి తన వంతు సేవలు అందించడమే కాకుండా తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన పితామహుడు ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ 13 వ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించారు ఈకార్యక్రమంలో ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, క్యాతం వెంకటేశ్వర్లు మెరుగు భీష్మ చారి సారంగం క్యాతం రాజేంద్రప్రసాద్ తాటికొండ రామచంద్రం పరంధాములు లింగమూర్తి మల్లేశం శంకర్ కుమార్ క్యాతం సత్తయ్య రమేష్ బూర రామచంద్రం కొంపెల్లి రమేష్ అరకుల సదానందం కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

జూలపల్లి-ప్రభాతవార్త:

జూలపల్లి మండలంలోని పలు గ్రామాలలో మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పూలను పేర్చి రామ రామ రామ ఉయ్యాలో అని బతుకమ్మ పాటలు పాడుతూ ప్రకృతిని పూలను పూజించే పండుగగా మహిళలు బతుకమ్మలు పేర్చి పాటలతో బతుకమ్మ ఆడారు.



## బాధితుడికి ఎల్ఓసి అందజేత

ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 21



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలానికి చెందిన దేశ గాని విగ్నేష్ అనారోగ్యంతో బాధపడుతు. హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్స్ లో చిక్సిత పొందుతున్నాడు.ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ ఓసి ద్వారా మంజూర్కారెన 2,లక్షల,50 వేల రూపాయల కాఫీ ను నేడు కుటుంబ సభ్యులకు అందజేసిన. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. అనంతరం బాధితుడు మాట్లాడుతూ పేదవాడికి అండగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేషానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, కోట మల్లికార్జున్, కోట పుల్లయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జటంగివెంకట్ నర్సయ్య యాదవ్, మట్టి సల్మాన్, మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ ,బీరం జాన్ రెడ్డి, పరుశరాములు గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యాదగిరి కుటుంబానికి చేయూత

స్వాన్ సంస్థ భరోసా



**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 21** నార్కట్ పల్లి పట్టణానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు మరియు నార్కట్ పల్లి ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి 1998 బ్యాచ్ కి చెందిన మట్టిపల్లి యాదగిరి గారు ఆకస్మికంగా మృతిచెందగా స్వాన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మామిళ్ల సత్తిరెడ్డి గారి ఆదేశాల మేరకు యాదగిరి పార్థివ దేహానికి నివాళులర్పించి రూ ..10,000/ వారి కుటుంబానికి స్వాన్ ఆర్థిక భరోసా అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో స్వాన్ వైస్ ప్రెసిడెంట్స్ మామిడి సుధాకర్ రెడ్డి కన్నెబోయిన నర్సింహా గౌరవ అధ్యక్షులు గూడూరు అంజిరెడ్డి పులిజాల నర్సింగ్ రావు కోఆర్డినేటర్ దామరఉదయ్ కుమార్ ప్రెస్ రిపోర్టర్ గిరి సోషల్ మీడియా కన్వీనర్ గడ్డం నాగరాజు పుల్లెంల నాగరాజు కొత్త స్వాన్ లింగయ్య, కొత్త దుర్గయ్య అంతటి రవి రావుల రంగయ్య మిర్యాల సైదులు పాలకూరి రమేష్ వివిధ బ్యాచుల రిప్రజెంటేటివ్స్ మరియు సభ్యులు పాల్గొన్నారు .

## నేడు విద్యుత్ ప్రసారంలో అంతరాయం

చిట్యాల, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

పట్టణ సబ్స్టేషన్ రెండవ లైన్ గురించి జరుగు పనులలో భాగంగా పట్టణంలోని ఆటోనగర్, నేరడ, ఉరుమడ్ల, తాళ్ల వెల్లంల, వేం, ఎలికట్టే గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ ప్రసారంలో అంతరాయం ఏర్పడుతుందని ఏ డి ఈ బాల్య నాయక్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సిద్ధమవుతున్న క్రీడాకారులు

క్రీడా నైపుణ్యాలను నేర్పిస్తున్న గోగు రాజయ్య, కట్టెకోల్ల వెంకటేష్

**ములుగు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేటలో గత ఐదు రోజులుగా కబడ్డీ క్రీడల్లో క్రీడాకారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. అక్టోబర్ నెలలో నిజాంబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు జిల్లాలో ఎంపికైన ఉత్తమ క్రీడాకారులకు కోచులు గోగు రాజయ్య, కటేకుల వెంకటేశులు నేర్పిస్తున్నారు

## విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన తప్పనిసరి

ఆ డస్ట్ర చైర్మన్ డాక్టర్ నరేష్ గౌడ్



**చొప్పదండి ప్రభాతవార్త** విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన తప్పనిసరి కలిగి ఉండాలని అడాస్ట్రా చైర్మన్ డాక్టర్ ముద్దం నరేష్ గౌడ్ అన్నారు ఈ మేరకు పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలలో ఆయన పాల్గొని మాట్లాడారు తెలంగాణలో నిర్వహించే బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందని అన్నారు విద్యార్థులకు క్షేత్రస్థాయి నుంచే పండగలపై సంస్కృతులపై అవగాహన కల్పించాలని లక్ష్యంతోనే తమ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు మహిళలు సంప్రదాయబద్ధంగా గౌరీదేవిని పూజించి తమ భక్తిని చాటుకుంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మహిళ మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులకు చీరల పంపిణీ

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త,



నగరంలోని కార్ఖానా గడ్డ అంబేద్కర్ భవనంలో మహిళా మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు ఈ మేరకు శ్రీ శ్రీనివాస మ్యారేజ్ బ్యూరో మీడి యేటర్ వెల్ఫేర్ అసో సియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గడమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన మహిళ మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులకు చీరలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు విశిష్టత ఉంటుందని అన్నారు ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ పండుగకు గుర్తింపు ఉందని ఈ సందర్భంగా మహిళలకు గుర్తింపును ఇవ్వాలని లక్ష్యముతో మహిళ సోదరీమణులకు పండుగ కానుకగా చీరాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు అంతకుముందు బతుకమ్మ సంబరాలను నిర్వహించుకున్నారు మహిళలు సాంప్రదాయ బద్ధంగా పాటలను పాడుతూ పండగ విశిష్టతను చాటి చెప్పారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గుండేటి వెంకటరెడ్డి ముఖ్య సలహాదారులు విశ్రాంతి పోలీస్ అధికారి జిల్లా అధ్యక్షురాలు గుండ్రాతి లత ప్రధాన కార్యదర్శి భక్తుల కుమార్ ఉపాధ్యక్షులు కొంపల్లి రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుచ్చిబాబు సంఘ నాయకులు లతా గోవిందుల రేవతి బుర్ర అనిత గౌడ్ ఎనగంటి సరిత హేమలత సువాసిని రజిత పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా చిన్న బతుకమ్మ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో చిన్న అనగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహించారు తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రశస్థి కలిగిన పండుగలలో బతుకమ్మ పండుగకు అగ్రస్థానం ఉన్న విషయం మన అందరికీ తెలిసిందే తిరక్క పూలతో బతుకమ్మను పేర్చి భక్తిశ్రద్ధలతో మహిళలు గౌరమ్మను పూజిస్తారు ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆటపాటలు సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ నేపథ్యంలో చొప్పదండి పట్టణంలోని గ్రంథాలయం వీధిలో పూలతోగగత 14 సంవత్సరాలుగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు ఇందులో మహిళలు మెడి కనకవ్వా మేడి లక్ష్మి మాదిరి లక్ష్మి మాచర్ల రజని శనగరపు చంద్రకళ బుసరపు విజయ లక్ష్మి కదారి దేవమని కోతపెల్లి తిరుమల మడిపెల్లి హేమ అందరూ ఎంగిలి పూల బతుకమ్మ లో పాలుగొన్నారు



# చొప్పదండి వార్త




## స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడిగా తుమ్మనపల్లి సత్యం

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం రామన్నపేట స్వర్ణకారుల సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు, ఈ సందర్భంగా సంఘం అధ్యక్షునిగా తుమ్మనపల్లి సత్యం ఎన్నికయ్యారు, అదేవిధంగా ఉపాధ్యక్షులుగా తుమ్మనపల్లి సత్యం, కార్యదర్శిగా తుమ్మనపల్లి శంకర్ ,కోశాధికారిగా తుమ్మనపల్లి విట్టల్, కార్యవర్గ సభ్యులుగా తుమ్మనపల్లి తులసి దాస్, రవి ,అశోక్, శ్రీనివాస్ ,చంద్రమోళి, సత్యనారాయణ ,ప్రవీణ్, రాజమోళి ,శ్రీనివాస్ ,గంగాధర్ ఎన్నుకున్నారు,

## మల్యాల లో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలో ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి ముద్దుబిడ్డ, కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు, సంఘం నాయకులు మాట్లాడుతూ, పద్మశాలి ముద్దుబిడ్డ బాపూజీ దేశ స్వాతంత్ర పోరాటం లో కీలక పాత్ర పోషించడమే కాకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు, మలిదశ ఉద్యమానికి ఊపిరి అందించిన మహనీయుడు బాపూజీ లక్ష్మణ్ అని కొనియాడారు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడని పేర్కొన్నారు, కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు.

**ఓదెల, ప్రభాతవార్త:** ఓదెల మండలం లోని ఓదెల, పోత్కపల్లి, మడక ,కనగర్తి, గుండ్లపల్లి,పిట్టల ఎల్లయ్య పల్లి, కొలనూర్ ,గోపరపల్లి, హరిపురం, లంబాడి తండా, నాంసానిపల్లి, అబ్బిడిపల్లి, జీలకుంట, శానగొండ, రూపు నారాయణపేట, ఇందుర్తి, గుంపుల, గూడెం, బాయమ్మపల్లి ,భీమరపల్లి, ఉప్పరపల్లి గ్రామాలతో పాటు ఇతర గ్రామాలలో తెలంగాణ సాంస్కృతికి ప్రతీక, మన ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ నేటి నుండి 9 రోజులు ఆడే బతుకమ్మ పండుగ ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రకృతి అందించిన రంగు రంగుల తిరోక్క పూలను తీసుకువచ్చి అందంగా బతుకమ్మను పేర్చి చిన్న బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ గా పిలుస్తారు మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అనే ఆట పాటలతో పాడారు



# చల్మెడ వలసవాది కాదు.. ప్రాంతీయ వాది

## చల్మెడపై విమర్శలు సరి కాదు

ప్రభాతవార్త కొనరావుపేట:

వేములవాడ బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు వలసవాది కాదని ప్రాంతీయ వాది అని టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాలు పార్టీలో ఉండి పార్టీ వీడి నాయకునిపై విమర్శించడం స్థాయికి మించి మాట్లాడడమేనని 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని 2 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి చేశారని గత ప్రభుత్వంలో మంజూరైన పనులను మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్టు చెబుతున్నారని యూరియాతో రైతులు ఇబ్బంది పడితే పట్టించుకోవడంలేదని గత 25 సంవత్సరాలు పార్టీలో ఉండి పార్టీకి వెన్నుపోటు పొడిచిన సింగల్ చైర్మన్ బండ నరసయ్య చల్మెడపై ఆరోపణలు చేయడం సరైనది కాదని ఇకనైనా నీ స్థాయికి మించి మాట్లాడితే టిఆర్ఎస్ నాయకులు ఊరుకోరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,



మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్ మాజీ సింగల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు గోపు పరశురాములు, సింగల్ విండో వైస్ చైర్మన్ భూమిరెడ్డి, నాయకులు కేందగంగాధర్, శివతేజ రావు, జీవన్ గౌడ్, రత్నాకర్, ఆరె మహేందర్, ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సూర్య నాయక్, వంగపల్లి శ్రీనివాస్ జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు ప్రారంభం

చందుర్తి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:





చందుర్తి మండలంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి, అమావాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. 9వ రోజు సద్దుల బతు కమ్మ వేడుకలను గ్రామాల్లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఆదివారం సాయంత్రం మండలంలో అన్ని గ్రామాల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు, మహిళలను నూతన వస్త్రాలు ధరించి తీరో క్క రంగు పూలతో పేర్చిన బతుకమ్మలను గుమ్మాలలో పెట్టి బతుకమ్మలను ఆడారు. అనంతరం స్థానిక చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు, మహిళలు ఒకరికి ఒకరు వాయినాన్ని ఇచ్చిపుచ్చుకున్నారు, బతుకమ్మ వేడు కలతో గ్రామాల్లో తొమ్మిది రోజులపాటు పండుగ వాతావరణం నెలకొన నుంది.

## కార్మికులు చేసిన ధర్నాకు దిగి వచ్చిన ప్రభుత్వం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికులు చేసిన ధర్నాకు భయపడి రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చి రేపు ముఖ్యమంత్రి సింగరేణి కార్మికులకు రావాల్సిన ఆర్థిక లాభాలు వెల్లడిస్తారని గుర్తింపు సంఘం ఎఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణిలో ధర్నా విజయవంతం చేసి లాభాల్లో వాటా సాధించుకుంటున్న కార్మికులకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎఐటియుసిపై అనవసరపు విమర్శలు మానుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో కార్మికుల సంక్షేమం కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న చరిత్ర కలిగిన ఎఐటియుసి యూనియన్‌పై ఐఎన్‌టియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్ యూనియన్‌లు అనవసరపు విమర్శలు సోషల్ మీడియాలో చేయడం మానుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని ఓసిపి 5లో జరిగిన గేట్ మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్‌లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి శనివారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, దీనిని హెచ్ఎంఎస్ యూనియన్ ముఖ్యమంత్రి ఢల్లీలో ఉన్నాడని, ఇది ఫేక్ న్యూస్ అని, పాత ఫొటో పెట్టి ఎఐటియుసి నాయకులు కార్మికులను మరోసారి మోసం చేస్తుందని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం జరిగిందని వారు ఆరోపించారు. హైదరాబాద్‌లో వివిధ సమీక్ష సమావేశాల్లో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రిని డిల్లీలో ఉన్నాడని హెచ్ఎంఎస్ యూనియన్ కార్మికులను తప్పు దోవ పట్టిస్తూ ఎఐటియుసిని బద్నాం చెయ్యడానికేనని వారు మండి పడ్డారు. సింగరేణిలో అవగాహన లేని సంఘాలు కార్మికులకు మాయమాటలు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారని వారు పేర్కొన్నారు. తమ పైరవీల కోసం ఎఐటియుసిని బద్నాం చేసి సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వంతో మిలాఖ్కతై సింగరేణిలో కార్మికుల ఐక్యతను దెబ్బ తీస్తున్నారని వారు ఆరోపించారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎఐటియుసి మాత్రమేనని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, నాయకులు బోగ సతీష్ బాబు, ఎం.చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## ఘనంగా దుర్గామాత ఆగమనం

### -భక్తిశ్రద్ధలతో పండగ జరుపుకోవాలి
### -సీఐ వెంకటేశ్వర్లు

ప్రభాతవార్త కొనరావుపేట:



కొనరావుపేట మండల కేంద్రంలో దుర్గామాత ఆగమనం కార్యక్రమం దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువత భక్తిశ్రద్ధలతో దుర్గామాత పండగ జరుపుకోవాలని అన్నారు దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 9 రోజులు దేవీ నవరాత్రులు జరుపుకొని భక్తులతో జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి కేంద గంగాధర్ బిజెపి మండల అధ్యక్షుడు బాలాజీ నాయకులు జవాజి ప్రసాద్ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు.. యువతులు

### -ఎంగిలి పూలతో బతుకమ్మకు స్వాగతం

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం ఎంగిలి పూలతో బతు కమ్మకు స్వాగతం పలుకుతూ మహిళలు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాలైన పూలు తీసుకువచ్చి బతుకమ్మను పేర్చి తెలంగాణ బతుకమ్మ ఆటపాటలతో ఆడిపాడి బతుకమ్మ సంబరాలు జరుపు కున్నారు. బతుకమ్మ ఆటపాటలు, కోలాటాలతో మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కొనరావుపేటలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ప్రభాత వార్త కొనరావుపేట:



కొనరావుపేట మండలంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఆదివారం కొనరావుపేట మండలంలో ఘనంగా నిర్వహించారు, అమావాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు లో మహిళలు అన్ని గ్రామాలలో తీరక్క పువ్వులతో బతుకమ్మ వేడుకలు మహిళలు ఘనంగా నిర్వహించారు అన్ని గ్రామాలలో చెరువులలో బతుకమ్మను నిమజ్జనం చేశారు

## కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నవమి వర్ష దుర్గశరన్నవారాత్రోత్సహవాలకు ఏర్పాట్ల కు ముస్తాబయిన మండపం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జిల్లా కేంద్రంలోని అష్ట లక్ష్మి ఆలయ ఆవరణలో కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నామ వర్ష దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. రేపు సోమవారం ఉదయం 8 గంటలకు అంగరంగ వైభవంగా శోభాయాత్ర బైపాస్ దేవిశ్రీ గార్డెన్ నుండి ప్రారంభమై పుర విధులు గుండా జంబిగద్దే ,అంబేడ్కర్ సర్కిల్, టవర్ సర్కిల్, రాంబాజార్, కృష్ణా నగర్ ,అష్ట లక్ష్మి నగర్ మీదుగా అష్టలక్ష్మి



ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారు మండపానికి చేరుతుంది. గత 8 సంవత్సరాల నుండి ఆలయంలో అమ్మవారిని సంపూర్ణాంగా మట్టితో తయారు చేసిన అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి అమ్మవారి మహా కలశ స్థాపన, దీక్షలు అంకురార్పణతో మొదలై ప్రతిరోజు ఒకరూపంతో, అలంకరణతో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నట్లు కనకదుర్గ సేవా సమితి నిర్వాహకులు తెలిపారు.

# జిల్లాలో ఉద్యమకారుల బస్ యాత్ర

**-ఉద్యమకారులకు న్యాయం చేసి పెద్దన్నగా రేవంతన్న నిలవాలి**

**-జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్**

ఓదెల ,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ తరువాత మన పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండలంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బస్ యాత్ర చేపట్టనునామాన్ని ఈ బస్సు యాత్ర కు జిల్లాలోని ఉద్యమకారులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు స్వరాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను త్యాగం చేసి రాష్ట్రం వచ్చిన తర్వాత అన్యాయానికి గురైన ఉద్యమకారులకు న్యాయం చేస్తామని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఉద్యమకారుల ఆత్మ గౌరవాన్ని నిలబెడతామని చెప్పడం పట్ల ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఉద్యమకారులకు రానున్న రోజుల్లో అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు ఉద్యమకారుల సంక్షేమమే తమకు ముఖం అని పేర్కొన్నారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని అన్నారుజిల్లా మంత్రి శ్రీధర్ బాబు , పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంటు విజయ రమణ రావు , రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ఎంపీ వంశీ ల నాయకత్వంలో త్వరగా నాయ్యం చేస్తే బాగుంటుంది అని ఆశాభావం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి , ఉద్యమకారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల సదాశివ్, చర్లపల్లి సురేష్ గౌడ్ , వేయిగండ్ల తిరుపతి , పలకల నరసింహారెడ్డి , గజ్వేల్లి రాజేశం ,బూరుగుపల్లి పుల్లారెడ్డి పలకలకర్ణాకర్ రెడ్డి , మాచర్ల రవీందర్ , అట్టపెల్లి రాజు , వంగ మొండయ్య , రామినేని శ్రీనివాస్ , కలవేని రాజయ్య ,కందుల రామయ్య ,కందుల నరేష్ తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ నాయకునికి భరోసాగా నిలిచిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 20వ డివిజన్ మల్యాలపల్లి గ్రామంలో ఇటీవల రైలు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చేయిని కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి రాజుని ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి కలిసి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని, వైద్య ఖర్చుల నిమిత్తం వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ తరపున రూ.20 వేల చెక్కును అందజేశారు. అదేవిధంగా భవిష్యత్తులో కృత్రిమ చేయిని పెట్టించడంలో కూడా సహకరిస్తామని, నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు, పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానని వ్యాల్ల హరీష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎండి.జాహిద్ పాషా, విహెచ్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిగిరి రాము, నడిపెల్లి సాయి, సార్ల ఉదయ్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిఫా రాష్ట్రీయ అవార్డు అందుకున్న చందనగిరి ప్రమీల

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు చందనగిరి ప్రమీల నిఫా 2025 రాష్ట్రీయ అవార్డుతో పాటు 10 వేలు బహుమతి అందుకున్నారు. ప్రమీల నిస్వార్థ సేవలకు ఈ అర్హుదెన పురస్కారం దక్కింది. ఆదివారం దేశ రాజధాని న్యూఢల్లీ భారత్ మండపంలో నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్ అండ్ యాక్టివిట్స్ ఫౌండర్ ప్రెసిడెంట్, 2చెర్మన్ ప్రిత్పాల్ సింగ్ పన్ను, ఉత్తర ప్రదేశ్ అధ్యక్షులు దిలీప్ కుమార్,అమిత్ గుప్తాల చేతుల మీదుగా ఆమె ఈ అవార్డు అందుకున్నారు. తన వెంట ఎల్లప్పుడూ ఉంటూ ప్రతి విషయంలో ప్రోత్స హిస్తున్న తన భర్త దుర్గం నగేష్కు, అవార్డు ఎంపికకు కృషి చేసిన సామాజిక సేవకులు యాదవరాజుకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



## బతుకమ్మ... బతుకమ్మ ఉయ్యాలో...

### ముత్తారంలో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ

ముత్తారం, ప్రభాతవార్త:



బతుకమ్మ... బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ముత్తారం మండలంలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగింది. ఎంగిలి పూల బతుకమ్మతో ముత్తారం మండలం మారుమోగింది. మహిళలు ఉదయం వేళ తీరొక్క పూలను కొనుగోలు చేశారు. ఇండ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రంగు రంగుల పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం వేళ మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లోని కూడళ్ల వద్ద బతుకమ్మలను ఏర్పాటు చేశారు. బతుకమ్మ... బతుకమ్మ ఉయ్యాలో.., చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ, రామ రామ ఉయ్యాలో, రామనే శ్రీ రామ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం రాత్రి బతుకమ్మలను స్థానిక కుంటలు, చెరువుల్లో నిమ్మజనం చేశారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో ఆదివారం మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రకృతి అందించిన రంగు రంగుల తిరొక్క పూలను తీసుకువచ్చి అందంగా బతుకమ్మను పేర్చి చిన్న బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మగా పిలుస్తారు. మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అనే ఆట పాటలతో ఆడారు.

## నేడు ప్రజా వాణి రద్దు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల కలెక్టరేట్లో సోమవారం ఈనెల 22 నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అన్ని జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈనెల 22 సోమవారం రోజున సమావేశమును ఏర్పాటు చేసినందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు, ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.

# మంథని వార్త

## ప్రతిభ కనబరిచిన మోడల్ స్కూల్ విద్యార్థులు

ముత్తారం, ప్రభాతవార్త:



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ముత్తారం మండలంలోని దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్17 కబడ్డీ పోటీల్లో 10వ తరగతి విద్యార్థులు ఎన్.శ్రావణ్కుమార్, ఎన్.హర్షవర్ధన్ మొదటి స్థానంలో నిలవగా, అండర్17 ఖోఖో పోటీల్లో 10వ తరగతి విద్యార్థి ఎస్.సిద్ధు మొదటి స్థానంలో నిలిచారు. అదేవిధంగా అండర్14 ఖోఖో పోటీల్లో 7వ తరగతి విద్యార్థులు బి.అక్షి త్ కుమార్, ఎన్.శశివర్ధన్ మొదటి స్థానంలో నిలిచారు. క్రీడా పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్ స్వప్నను ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్, అధ్యాపకులు అభినందించారు.

## మంథనిలో ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు

మంథని ప్రభాతవార్త:



ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు మంథనిలో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తీరొక్క పూలతో మహిళలు సాంప్రదాయంగా భక్తిశ్రద్ధలతో బతుకమ్మను తయారుచేసి ఎంగిలిపూల బతుకమ్మలు ఆడారు. మంత్రి పట్టణంలోని గాంధీ చౌక్ లో ఏర్పాటు చేసిన ఎంగిలిపుల బతుకమ్మ పలువురినీ ఆకట్టుకుంటుంది. గాంధీ చౌక్ ఉత్స వ కమిటీ సభ్యురాలు రేపాల ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బతుకమ్మ వేడుకలు పలువురిని ఆకట్టుకున్నాయి. అదేవిధంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు.

## వైభవంగా ప్రారంభమైన పూల పండుగ బతుకమ్మ సంబురాలు

ప్రభాతవార్త ఏటూరునాగారం సెప్టెంబర్ 21:

మండల కేంద్రంలో వైభవంగా పూల పండుగ, బతుకమ్మ సంబరాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. స్థానిక శివాలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణం, రామాలయం ,బొడ్రాయి సెంటర్ ,బస్టాండ్ సెంటర్ నందు వివిధ ప్రధాన కూడళ్ల వద్ద మహిళలు చిన్నారులు బతుకమ్మలతో సందడి చేశారు . మొదటిరోజుఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజులపాటు కొనసాగి సద్దుల బతుకమ్మతో బతుకమ్మ పండుగ ముగుస్తుంది. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగామహిళలు, చిన్నారులు తీరక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో ,కోలాటాలతో ,నృత్యాలు చేస్తూ,ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు .బతుకమ్మ పండుగ సందర్భంగా ఆయా కమిటీల వారు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చేయాలి

## పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లోక మల్లారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఎంపీటీసీ,జడ్పిటిసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీని బలోప్పేత చేయడానికి ప్రతి ఒక్కరు ఒక సైనికుడిగా పనిచేస్తూ ఎవరి గ్రామంలో వారు మాజీ మంత్రి ఈశ్వర్ మన గ్రామం కోసం ఇచ్చిన నిధులను,మనం చేసిన అభివృద్ధిని చూపిస్తూ, రానున్న ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ముద్దం మల్లేశం



అంజమ్మ,రంగు గంగాధర్ గౌడ్,పులి రాజేశం,మోదుంపల్లి రాజు,తిరుపతి,రంగు శ్రీనివాస్,వినోద్,కోరుకంటి రాజేశ్వరరావు,ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి,తిరుమణి నరసింహారెడ్డి, గంగాధర్,భాస్కర్ రెడ్డి,ఉప్పులంచ లక్ష్మణ్,రాచకొండ ఆనందం, నాగుల రాజశేఖర్ గౌడ్,వెల్మ సత్యనారాయణ రెడ్డి,చిన్నం తిరుపతి,కాసేట్టి వీరేశం,మడిగల తిరుపతి, గోలి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నా

బెత్తపు శ్రీజ లక్ష్మీ  మ్రరాజం

ఎండపల్లి, ప్రభాతవార్త మండలంలోని గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల జిల్లా స్థాయిలో ,మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యా యులుగా అవార్డు పొందిన ఉపాధ్యాయులకు,తల్లిదండ్రుల, ఉపా ధ్యాయుల సమావేశాన్ని పురస్కరించుకొని, శుక్రవారం రోజున ప్రధానో పాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులైన సామాజిక సేవకురాలు బెత్తపు శ్రీజ లక్ష్మీరాజం, సమక్షంలో ఇటీవల ,ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఘనంగా శాలువాతో సన్మానించడం జరి గింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల్లో అజ్ఞానం అంధ కారం తొలగించి విద్యావంతులం తీర్చిదిద్దే ఆదర్శ సమసమాజ నిర్మాతలు ఉపాధ్యాయులేనని, అలాగే విద్యార్థులు ఉన్నతంగా ఎదగడానికి దిశా నిర్దేశం



చేసేది గురువే అని తమ ఉన్నతికి కారణమైన గురువులను జీవితకాలం గుర్తుంచుకోవాలని, విజ్ఞప్తి చేస్తూ,ఉత్తమ ఉపాధ్యాయులను ఇలా సన్మానించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు,

# యువ సబర్మతి యూత్ ఆధ్వర్యంలో మట్టి తొలగింపు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



యువసభర్మతి యూత్ ఆధ్వర్యం లో గొల్లపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద రోడ్డుపై పేరుకుపోయిన ఇసుక, మట్టిని తొలగించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్దనుండి బస్టాండ్ వరకు వర్షానికి ఇసుక మట్టి వచ్చి రోడ్డుపై పేరుకుపోయి వాహనదారులకు ఇబ్బందికరంగా ఉండటంతో వాహనదారులు ప్రమాదారుల బారిన పడుతున్నారు గమనించిన యువ సబర్మతి యూత్ సభ్యులు ఆదివారం సాయంత్రం శ్రమదానం చేసి మట్టిని తొలగించి ట్రాక్టర్ల ద్వారా తరలించారు. వారు మాట్లాడుతూ పేరుకుపోయిన మట్టి వల్ల వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వ్యాపారస్తులు యూత్ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో యువ సబర్మతి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

### నవమి వర్ష దుర్గశరన్నవారాత్రోత్సహవాలకు ఏర్పాట్లకు

# ముస్తాబయిన దుర్గ దేవి పలు మండపాలు

పదకొండు రోజుల పాటు ప్రత్యేక పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జిల్లా కేంద్రంలోని పలు మండపాలలో నామ వర్ష దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం కానుంది భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. రేపు సోమవారం ఉదయం 8 గంటలకు అంగరంగ వైభవంగా శోభాయాత్ర బైపాస్ దేవిశ్రీ గార్డెన్ నుండి ప్రారంభమై పుర విధులు గుండా జంబిగద్దే ,అంబేడ్కర్ సర్కిల్, టవర్ సర్కిల్, రాంబాజార్, కృష్ణా నగర్ ,గోవుందుపల్లె ఏరియల గుండా మీదుగా పలు సేవ సమితిలు వారి అమ్మవారి ఊరేగింపుగా వెళ్ళానున్నాయి పలు మంటప ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారు మండపానికి చేర్చనున్నారు.

# మైభారత్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ఓరా హోరి

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల మైదానంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభమయ్యాయి ఓరా హురిగా జరిగాయి.కార్యక్రమానికి బుగ్గారం మండలంలోని వివిధ చుట్టుపక్కల గ్రామాలలో నుండి క్రీడాకారులు సుమారుగా గా 200 మంది పాల్గొన్నారు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఈ భూమేష్ బుగ్గారం పంచాయతీ సెక్రెటరీ అక్బర్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి పోటీలు ప్రారంభించారు, పోటీలో భాగంగా కబడ్డీ విభాగంలో బుగ్గారం మరియు వెల్గొండ జట్లు ఫైనల్లోకి చేరుకున్నాయి, వాలీబాల్ సెమీస్ , ఫైనల్స్ అతలిటిక్స్ ఇతర ఈవెంట్లు రేపు యధావిధిగా కొనసాగుతాయి, క్రీడా పోటీలకు వాలీబాల్ 12 జట్లు మరియు కబడ్డీ 08 జట్లు పాల్గొంటాయి కార్యక్రమంలో మై భారత్ జగిత్యాల యువజన వాలంటరీ మారం గణేష్ ప్రోగ్రాం ఆర్గనైజర్ సుంకం ప్రశాంత్ , రాహుల్ , సుశాంత్, నవీన్ ,మరియు ఇతరులు పాల్గొన్నారు,

# ధర్మపురి వార్త

## సుద్ధపల్లిలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని సుద్ధ పెల్లి గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు, మలి దశ తెలంగాణ ఉద్యమ కారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు మండల పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. మండలంలోని సుద్దపల్లి గ్రామంలో లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలను,త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు గాజుల గంగ మల్లేశం, చేనేత ఐక్య వేదిక మండల అధ్యక్షుడు ఎలగొండ వెంకట రమణ. మండల ప్రధాన కార్యదర్శి అందే వెంకటేశం, క్యాషియర్ బోగ గోపి, మండల కార్యదర్శి గంగాధర్, మండల ఉపాధ్యక్షులు గాలిపల్లి సత్తయ్య,పద్మశాలి పెగడపల్లి టౌన్ అధ్యక్షులు గాజుల నర్సయ్య, సుద్దపల్లి అధ్యక్షులు గంట్యాల లింగయ్య, నాయకులు. జిల్లా పోపా కార్యదర్శి కట్ల రమేష్. నాయకులు గుర్రం సాగర్, తిరుపతి, కొప్పుల కుమార్, లైశెట్టి శంకరయ్య,గంట్యాల వెంకటేష్,రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంతో పాటు ,మండలంలోని రంగదాముని పల్లెలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రంగధామునిపల్లెలోని ఆయన విగ్రహానికి, మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలను, త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంకం భూమయ్య, ప్రదాన కార్యదర్శి చౌటపల్లి తిరుపతి (బట్టల), ఉపాధ్యక్షులు గాజెంగి హనుమాన్లు, కోశాదీకారి అంకం లక్ష్మీనారాయణ,మాజీ అధ్యక్షులు గాజెంగి సత్తయ్య, చౌటపల్లి తిరుపతి, మాజీ కోశాధికారి అంకం లింబాద్రి,మాజీ ప్రధాన కార్యదర్శి అందే లక్ష్మణ్, సభ్యులు ఎనగందుల సుదర్శన్, సామల వీరస్వామి, జడల సమ్మయ్య, అంకం రామస్వామి, గుండేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం రైల్వే కాంట్రాక్టు కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త:

సిఐటియు అనుబంధ తెలంగాణ రైల్వే కాంట్రాక్టు క్యాజువల్ అండ్ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ రామగుండం డిపో 2వ మహాసభ ఎండి యాసిన్ అధ్యక్షతన జరిగింది. ఈ గత రెండు సంవత్సరాలుగా రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ చేసిన కృషి సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకున్నారు. ఉద్యోగ భద్రత, కార్మిక హక్కుల రక్షణ, కొత్త హక్కులు సాధించుకోవడం కోసం అన్ని డిపార్ట్మెంట్ల కార్మికులను ఐక్యం చేసి యూనియన్ పోరాడుతుందని నాయకులు అన్నారు. అనంతరం నూతన కమిటీని జిల్లా కోశాధికారి ఎం.రామాచారి ప్రవేశ పెట్టగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎం.రామాచారి, అడ్వైజర్ ఎన్.బిక్షపతి, అధ్యక్షులు ఎండి.యాసిన్, ప్రధాన కార్యదర్శి బొంకూరి మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.సతీష్, కోశాధికారి కే.తిరుపతి, ఉపాధ్యక్షులుగా మాచర్ల అశోక్, సరళ, ఎండి.రఫీక్, లల్లునాయక్, రామకృష్ణ, కార్యదర్శులుగా బి.శివ జ్యోతి, ఈ.ప్రదీప్, కే.రేణుక, బాలు నాయక్, ఏడుగురు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

### ఒక్కేసి పువ్వేసి చందమామ..

# ఎంగిలిపూల బతుకమ్మతో షురూ అయిన బతుకమ్మ ఆటలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:





తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ ఆటలు దేశంలో ఎక్కడలేని విధంగా పట్టణ, పల్లెపడుచులకు బతుకమ్మ ఆటలు తొమ్మిది రోజుల పాటు ఆబాల గోపాలాన్ని సృష్టిస్తాయి. ఆదివారం మహాలయ పక్షాలలో చివరి రోజైన ఆదివారం పిత్రు అమవాస్య కావడంతో పల్లెల్లో, పట్టణాల్లో ఎంగిలిపూల బతుకమ్మతో బతుకమ్మ ఆటలు షురూవయ్యాయి. సృష్టిలో భగవంతుడిని పూజించేందుకు పూలతో పూజిస్తూ ఉంటాం. అలాంటిది ప్రకృతిలో లభించే సప్త వర్ణాల పూలను ఆరాధించే ఏకైక గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని మహిళలు గొప్ప ఆరాధిస్తారు. ఆదివారం ఉదయమే ఎక్కడ చూసిన మహిళలు, పిల్లలు, పురుషులు తంగెడు, గునుగు, ముత్యాల పువ్వు, బంతి, చామంతి, కట్ల శంఖం, గుమ్మడి, రాచగుమ్మడి, పైడు తంగెడు అనేక రకాల పువ్వులను సేకరించుకుని, సహా ప్రకృతి ఆరాధించే తీరొక్క పూలతో బతుకమ్మలను మహిళలు ఆకర్షణీయంగా పేర్చారు. పేర్చిన బతుకమ్మలను పూజగదిలో దేవుడి ముందు ఉంచి, సాయంత్రం ముస్తాబైన మహిళలు సమీపంలోని ఆలయాల వద్ద చెరువుగట్లు కుంటలు, పాఠశాల మైదానాలు, కాల్వలు, వాగుల వద్ద గంటల తరబడి అంబరాన్నంటే సంబరాలతో బతుకమ్మ ఆటలు ఆడిపాడారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ బతుకమ్మ ఆటలలో మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ, రెండోవ రోజు అటుకుల బతుకమ్మ, మూడోవ రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాల్గోవ రోజు నానబియ్యం బతుకమ్మ, ఐదోవ రోజు అట్ల బతుకమ్మ, ఆరోవ రోజు అలిగిన బతుకమ్మ, ఏడోవ రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదోవ రోజు వెన్నముద్దల బతకమ్మ, తోమ్మిదోవ రోజు సద్దుల బతుకమ్మ (పెద్ద బతుకమ్మ) వేడుకలను ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని నలుమూలాల, ఇతర దేశాలలో తెలంగాణ ఆచారాలను అద్దంపట్టే విదంగా తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలతో ఆటలు ఆడి, మహిళలు ఆనందపరవశ్యంతో మునిగితేలుతారు. ఆ మరునాడు (ఆర్యం) ఎడమ ఇచ్చి మరుసటి రోజు విజయదశమి (దసరా) పండుగను దశదిశలా ఘనంగా జరుపుకుంటారు.

## ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

**-ఎంగిలిపూల బతుకమ్మతో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మహిళలు ఉత్సాహంతో ఎంగిలిపూల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు

ఘనంగా, ఉత్సాహంతో ప్రారంభించారు.జగిత్యాల జిల్లాలో ఆదివారం మహిళలు చిన్నారులు పెద్దలు ఉత్సాహంగా వాడవాడలలో బావిలో తవ్వి ఎంగిలిపూల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ఆటలు పాటలు డిజె సౌండ్స్ మధ్య ప్రారంభించారుతొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన పూలపండుగ మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటారుజగిత్యాల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ,రాయికల్, ధర్మపురి, ఐదు మున్సిపాలిటీలతోపాటు, 20 మండలాలు లోని అన్ని గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మ మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రారంభించి ఉత్సాహంగా ఆటపాటలతో మొదటి రోజు సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారుజగిత్యాల పట్టణంలోని విద్యానగర్ పోచమ్మ వాడ అశోక్ నగర్ జంబి గద్దె ధరూర్ క్యాంపు కృష్ణ నగర్ అరవింద్ నగర్ సంతోష్ నగర్ తదితర ప్రాంతాలలో వాడ వాడలా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఉయ్యాలో జంపాల అంటూ పాటలు పాడుతూ కోలలు వేస్తూ డిజె సౌండ్ల తో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు ఎంగిలి పూలతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు 9 రోజులకు ఘనంగా నిర్వహించుకొని సద్దుల బతుకమ్మతో వేడుకలు ముగుస్తాయి.

## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త:





దేశంలో ఎక్కడ లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో పువ్వులనే దేవుళ్ళుగా పూజించే గొప్ప పండగగా అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, తొమ్మిది రోజులపాటు రోజుకు ఒక్క పేరుతో అత్యంత వైభవంగా మహిళలు జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ. మానకొండూరు మండల కేంద్రంలో ని వివిధ గ్రామాలలో ఆదివారం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆడబిడ్డలు ఉపవాసాలు ఉండీ, రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి, గ్రామాలలోని కూడలి వద్ద బతుకమ్మను పెట్టి, ఆటపాటలతో, కోలాటాల మధ్య నృత్యాలు చేపడుతూ మొదటి రోజు వేడుకలను వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ వేడుకల సందర్భంగా వీధుల్లో డీజే చప్పులతో బతుకమ్మ పాటలతో, మార్మోగాయి.

## అక్షయ విద్యార్థికి తైక్వాండోలో బంగారు పతకం

చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ తైక్వాండో పోటీలకు అర్హత సాధించారు మండల పరిధిలోని ఆర్నకొండఅక్షయ ఇంగ్లీష్ మీడియం విద్యార్థి జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 20 నా పొన్నాల గార్డెన్ లో జిల్లా స్థాయి తైక్వాండో పో టీలను జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ తరపున నిర్వహించారు ఈ పోటీల్లో అక్షయ ఇంగ్లీష్ మీడియం విద్యార్థి గొల్ల సిరి చందన బంగారు పతకాన్నిసాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయింది ఆ విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ తమ్ముడి కనకరాజు ప్రిన్సిపల్ తమ్ముడి శ్రీమతి తైక్వాండో శిక్షకులు నాగమణి అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామని గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యున్నత ఫలితాలను అందిస్తున్నామని అన్నారు గతంలో కూడా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తమ పాఠశాల విద్యార్థులు పథకాలను సాధించారని తెలిపారు.




## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు అర్హత సాధించిన తైక్వాండో క్లబ్ ప్లేయర్స్



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 20న పొన్నాల గార్డెన్లో జిల్లా స్థాయి తైక్వాండో పోటీలను జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ తరపున నిర్వహించారు . ఈ పోటీల్లో కోరుట్ల, మెట్పల్లి పట్టణాలకు చెందిన మాస్టర్ తైక్వాండో క్లబ్ ప్లేయర్స్ 20 మంది అండర్ 14 , అండర్ 17 ఏజ్ కేటగిరీలో పాల్గొని 2 గోల్డ్ మెడల్, 6 సిల్వర్ మెడల్స్ను ఫైటింగ్ విభాగంలో వివిధ వెయిట్ కేటగిరీలో కైవసం చేసుకుని రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు అర్హత సాధించారు. జగిత్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ చక్రధర్ రావు చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ జి సంతోష్ కుమార్, అధ్యక్షులు కే గంగారావు మాస్టార్లు ప్లేయర్స్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు , నేషనల్ కోచ్, రెఫరీ, గ్రాడ్యుయేట్స్ ఇన్ తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ నావనంది రమేష్, కోచ్లు రాజేందర్ , సంతోష్ , సతీష్, మనీ, రాహుల్ లు పాల్గొన్నారు.

## వైభవంగా సాగిన దుర్గామాత శోభాయాత్ర

**కళాకారులతో భారీ ఊరేగింపు**

**హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

చందుర్తి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత శోభ యాత్రను ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ శోభ యాత్రకు మహారాష్ట్ర రాష్ట్రం నాందేడ్ నుండి 50 మంది డప్పు కళాకారులను తీసుకువచ్చి శోభయాత్రను నిర్వహించారు. ఈ శోభ యాత్రకు మండల కేంద్రానికి చెందిన భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలైన రామన్నపేట, తిమ్మాపూర్, ఆశీరెడ్డి పల్లె, మరిగడ్డ, మల్యాల గ్రామాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చి కళాకారుల డప్పు నృత్యాలను తిలకించారు. చందుర్తిలో శోభాయాత్ర 5 గంటల పాటు కొనసాగింది. ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్, లయన్స్ యూత్ సభ్యులు, దుర్గామాత భక్తులు పాల్గొన్నారు. సోమవారం రోజున దుర్గ మాతను ప్రతిష్ఠించనున్నారు.

## ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావును పరామర్శించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు మాతృమూర్తి ప్రేమలత ఇటీవల మరణించారు. హైదరాబాద్లోని నివాసంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావును పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆదివారం పరామర్శించారు. ముందుగా ప్రేమలత చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

